ఆచార్యులవారు వేషాలు వేస్తారు!

బందరు ఉపన్యాసంమీద బయలుదేరిన దుమారం

"శ్రీ రాఘవాచార్యులుగారు ఉపన్యసించుచూ, నాటక విసర్జనాన్ని ఇచ్చటనే ప్రథమముగా చేయుచున్నా"నని చెప్పిరి. మేనెల 6-వ తేది ఆంధ్రపత్రికలో శ్రీ డి. వి. సుబ్బారావుగారి సన్మాన మహోత్సవ సభాకార్యక్రమాన్ని రిపోర్టు చేస్తూ బందరునివిలేఖరి రాసినమాట లివి.

"ముఖప్రీతి మాటలు మాట్లాడటం నాచేతకాదు...వేషాలు వెయ్యడం ఇక మానివేయ నిశ్చయించుకున్నాను. నాకిక ఒకరిని చూచి ఖేదవ పలసిన పని యేమున్నది?" మే నెల 8-వ తేది కృష్ణాపత్రిక సదరు సన్మాన సభలోనే శ్రీరాఘవాచార్యులుగారి అమృత వాగ్ధోరిలోనించి పోసుచేసిన కొన్ని చిరుతేకగ లివి.

పైరెండు పత్రికలలోనూ పైరెండు వాక్యాలూ చదివి నేను నిర్ఘాంతపడిపోయిన మాట వాస్తవం. పైన పుదాహరించినవాక్యాలు తెలుగే అయితే, 'నాటకంలో వేషాలు వెయ్యడం ఇక మానివేయ నిశ్చయించుకున్నాను' అని శ్రీ రాఘవాచార్యులుగారి భావమైనట్టు తెలుగు తెలిసినవారంతా అర్థం చేసుకొనివుంటారు. అదే అర్థాన్ని పురస్కరించుకుని మే 16 తేది ఆంధ్రపత్రికలో శ్రీ ఆచార్యులవా రెందుకీ శపథం చెయ్యవలసివచ్చిందో అని నేను తర్కించాను; శంకించాను; విచారపడ్డానుకూడా.

ఆంధ్ర, కృష్ణాపత్రికలలో ప్రకటించబడిన రిపోర్టులకుగాని, దరిమిలా వావ్యాసానికిగాని శ్రీ రాఘవాచార్యులుగారు 'కాదు'నిగాని, 'ఔ'నని గాని సమాధానం రాయకపోవటంచేత పైరెండు పత్రికల రిపోర్టులూ క్రమమైనవే నని నే నూహించకోవలసి వచ్చింది.

అయితే ఆచార్యులవారు మౌనం వహించినా, ఆచార్యులవారి అంతరాత్మకు సంరక్షుకర్తలుగా ఒకరిద్దరు బయలుదేరి, నేను తీసిన అర్థం అపార్థమనీ, నవూహ అపోహ అనీ శ్రీ రాఘవాచార్యులుగారి 'అంతర్గతాభిప్రాయం' ఇదీ అంటూ బయటపెట్టారు. ఆచార్యులుగారి 'అంతర్గతాభిప్రాయం' ఇదీ అని బల్లగుద్దిచెప్పగల పరేంగితజ్ఞానం శ్రీ టి. వి. కృష్ణారావు బి. ఏ. గారివంటి అంతరంగికులకు అబ్బివుండవొచ్చు. కాని, అంతటి ఘన్నహితులంకాని నాబోటి అకేవ ఆంధ్రలోకానికి ఆచార్యులుగారు బహిరంగంగా వెల్లడించిన అభిప్రాయాలే ఆధారమైనవి.

'ఆనంద' సమాధానం

శ్రీ ఆచార్యులుగారి 'నిజాభిప్రాయము'నకూ ప్రకటితమైన ధోరణికీ అపంతయు సంబంధ మున్నట్లు' శ్రీకృష్ణారావు బి. ఏ. గారికికూడా గోచరింపలేదు. కాబట్టి పత్రికలలో ప్రకటించబడిన మాటలకు నాకుతోచిన అర్థమే శ్రీ కృష్ణారావుగారికి కూడా తోచివన్నమాట. ఐతే, ఆచార్యులుగారి 'నిజాభిప్రాయం,' 'అంతర్గతాభిప్రాయం' రావుగారు ఎరగదగిన స్థితిలో వుండటంచాత అక్కడ ఆ అర్థం పొసగదని వారికి అనుమానం తోచివుండాలి.

మేనెల 22 వ తేది కృష్ణాపత్రికలో, లోగడ నా వ్యాసాన్ని విమర్శిస్తూ, ఆచార్యులుగారి అమృతోక్తులపైన వ్యాఖ్యానం వెలయజేసిన "కలందాన్"గారు, కూడా 'వేషాలు వెయ్యడం ఇక నుంచి మానుకుంటానని శ్రీ ఆచార్యులుగా రన్నమాటలకు అర్థం అదికాదు, వేరేవుంది అన్నారు.

'నాట్యకళా సేవకు నాహృదయం క్రేళ్లురుకుతోంది. అవకాశం దొరికితే, ఈన్యాయవాదవృత్తిని తన్నివేసి, ఈసేవకై నాశేష జీవితాన్ని అంకితం చెయ్యాలని వుంది' అని ఆచార్యులుగారు తమ ఉపన్యాసాంతంలో అనడంచేత, నేను తీసిన అర్థం అపార్థంగా తేల్చారు.

ఆచార్యులుగారు ఉపన్యాసం మొదట్లో తాము ఇటుపైన ఏమి చెయ్యదలచుకోలేదో ఏవిధమైన అస్పష్టతాలేకుండా అసందిగ్ధంగా వెల్లడించారు. 'కలందాన్' గారు దీన్ని కాదనలేరు. ఉపన్యాసంకొనను శ్రీ ఆచార్యులుగారు తామేం చెయ్యదలచారో అస్పష్టంగా, గర్భితంగా సూచించివూరుకున్నారు.

ఈ రెంటికీ ముడిపెట్టివొచ్చి నే,'వేషాలు వెయ్యటం మానివేస్తాను' అన్నమాటలకు 'వేషాలువేస్తాను' అన్నముక్కే నిజమైనఅర్థమని 'కలందాన్' గారి సమర్థన! వక్రోక్తి అలంకారం కాబట్టే, ఆచార్యులుగారు అలంకారప్రియులు కాబట్టే, అలంకారంగా మాట్లాడటంలో ఈ అన్యోన్యవైరుధ్యం తటస్థించివుండవచ్చు. ఆసమన్వయం కుదరకనే, నేనుకూడా ఒకవేళ 'వేషాలికవెయ్యను' అనడంలో వేషధారణమాత్రం మాని, ఇతర విధాల నాట్యభారతిని సేవించుతానని పాంకేతికార్థమేమో?"అని వావ్యాసంలోరాశాను.

'వేషాలువెయ్యడం ఇక మానివేయ నిశ్చయించుకొన్నానండి' అన్నమాటలు ఆచార్యులగారి 'నోటినుండి జారివచ్చినవి' అన్నారు 'కలందాన్'గారు. అంటే ఈమాటలు అప్రయత్నంగా ఆచార్యులుగారి నోటిలో నుంచి జారినవేగాని, బుద్ధిపూర్వకంగా, మనసారా వారన్నమాటలు కావని ఈవ్యాఖ్యాతల అభిప్రాయం.

ఆచార్యులుగారినిగురించి నా కెన్నడూ అలాంటి తప్పుడు అభిప్రాయం లేదు. ఆచార్యులుగారు కేవలం ఆర్టిస్టులే గాదు, ప్రముఖ న్యాయవాదులు, వ్యవహారవిదులు. తమమాటలను తూచి మరీ ప్రయోగిస్తారు. అన్నమాటను పాలించేవారు. విదేశసంచారం చేసి తిరిగివచ్చిన కొత్తల్లో 'నేనిక Boy - girls తో ఆట్టచేయటం మానుకొన్నాను' అని శపథం పట్టారు. ఆ శపథాన్ని త్రికరణంగా పాలించారు. అందుచేత వారెన్నడూ తాము చేయనిపనులు చేస్తామనిగానీ, చేస్తామన్నవి చెయ్యకుండా మానటంగాని చెయ్యరు. అంతటిమాటపట్టింపుమనుషులు కాబట్టే 'అయ్యో! ఎందుకీ విధంగా మాట్లాడారా?' అని నేను విచారించాను. నా విచారం సహేతుకం కాదని 'కలందానులు' గాని, కృష్ణారావులుగాని అనగలరా?

ఇంతకూ, రాఘవాచార్యులుగారు ఇకమీదట వేషాలు వెయ్యటంగాని, రంగస్థలవిరమణంగాని చెయ్యబోవటం లేదని వీరిద్దరూ ప్రకటించారు. అందుకు సంతోషిస్తున్నాను. ఇందులో శ్రీ కృష్ణారావుగారు రాఘవాచార్యులుగారితో ఖుద్దున మాట్లాడి, వారి'అంతర్గతాభిప్రాయాన్ని' ప్రకటించారు కాబట్టి ఇక ఈవిషయంలో చచ్చులేదనుకోవచ్చు.

'శ్రీ రాఘవాచార్యులుగారికి సముచితమైన ఘనసన్మానం ఆంధ్రదేశం ఋణపడివున్నదనీ, రాఘవాచార్యులుగారి పేర ఆంధ్రనాట్యకళామందిరాన్ని నిర్మించి ఆంధ్రదేశం ఆఋణం తీర్చుకోవాలి' అని నేను చేసిన సూచనను 'కలందాన్' 'గారూ, కృష్ణారావుగారూ ఆమోదించినందుకు మరింతసంతోషిస్తున్నాను.

అంతేకాదు, శ్రీ ఆచార్యులుగారుకూడా ఈ అభిప్రాయంతో ఏకీభవించి, కళాసేవకు ఏకాగ్రచిత్తంతో పాటుబడతానని చెప్పటం మరింత ముదావహం.

ఈ సన్మానప్రయత్నాన్ని అజ్ఞాతచరిత్రులైన ఆచార్యకింకరులపైనే వుంచక, సుప్రసిద్ధులైన ఆంధ్రమహాజను లీకార్యభారాన్ని వహించవలె నని ఆశిస్తున్నాను.

యుద్ధము - చేనేత పరిశ్రమ

ఈయుద్ధానికి పూర్వము ఒకమణుసు ఏకులు రు 8-0-0 లకు అమ్మబడెను; యిప్పుడు రు 24-0-0 లకు అమ్మబడుచున్నవి. మణుసు ఏకులను వడికితే 64 వారల నూలు తయారగును. ఈ 64 వారల నూలుతో 50 అంగుళముల వెడల్పును, 18 పుంజములును కలిగిన 100 గజములబట్ట తయారగును. యుద్ధానికి పూర్వము ఆఖద్దరు గజము ఒకటికి 0-8-6 అమ్మబడెను. ఇప్పుడు రు 1-12-0 అమ్మబడుచున్నది. ఒకగజము ఖద్దరుగుడ్డలో గల ధర లేదా రు 1-8-6. ప్రత్తిని పండించినరైతునకు పోవుచున్నదా? లేక వడికినవారికి పోవుచున్నదా? లేక భార్యబిడ్డలతో కష్టపడి ఆ ఖద్దరును నేసిన చేనేతపారిశ్రామికునకు దొరుచున్నదా? లేక, యీవ్యాపారముచేయుచున్న మధ్యవర్తులహస్తగత మగుచున్నదా?

	యుద్ధానికి పూర్వము.	ఇప్పుడు.
1 మణుసుఏకులు	రు 8-0-0	రు 24-0-0
వడుకుకూలి	22-0-0	56-0-0
నేతకూలి	20-0-0	50-0-0
	రు 50-0-0	రు 130-0-0

100 గజముల ఖద్దరుగుడ్డ వుత్పత్తి ధర.

యుద్ధమునకు పూర్వము గజము ఒకటికి 0-8-0 గిట్టుబాటై యుండగా, 0-8-6 కు అమ్మబడెను. ఇప్పుడో, గజము ఒకటికి రు. 1-5-0 గిట్టుబాటవుచుండగా రు 1-12-0 కు అమ్మబడుచున్నది. యుద్ధము నెపమున మధ్యవర్తులెట్లు విపరీతమైన లాభములనుగడించుచున్నారో యిందుమూలముగ తెలియగలదు.

మరనూలు

ఈ యుద్ధానికి పూర్వము నె 40 రు పదిపౌనుల మరనూలు కట్ట రు 6-4-0 కు అమ్మబడెను. ఆ రకమే యిప్పుడు పదిపౌనుల కట్ట రు 45-0-0 లకు అమ్మబడుచున్నది. యుద్ధానికి పూర్వము రు 8-0-0 లకు అమ్మబడిన ఒకమణుసు ప్రత్తి(ఏకులు) యిప్పుడు రు 24-0-0లు అమ్మబడుచున్నది. అనగా పదిపౌనులప్రత్తికి రు 6-8-0 ధరలో హెచ్చుదలయున్నది.

యుద్ధానికి పూర్వము. ఇప్పుడు.

10 పౌనుల ఏకులు,	రు 3 4-0	రు 9-12-0
మిల్లులో వడకడము వగైరాచార్జీలు	రు 1-14-0	రు 2-8-0
మిల్లుయజమానుల, నూలువర్తకులలాభం	,, 1-2-0	,,32-12-0
	రు 6-4-0	రు45-0-0

మరనూలుధరలో గల, యీ విపరీతమైన తేడా (38-12-0) ప్రత్తిని పండించిన రైతునకా, లేక మిల్లులో చెమటోడ్చి పనిచేసిన కూలివానికా, లేక పెట్టబడిదారులకు మిల్లుయజమానులకా, లేక నూలువ్యాపారస్థులకా, లేక ఎవరికి దొరుచున్నది?

ధరలకంట్రోలు

ప్రభుత్వమువా రములలోనికి తెచ్చిన అధికలాభాల పన్ను చట్టము ననుసరించి, యెవరో ఒక రీతిగుగ గడించగలుగుచున్న అధికలాభాలలో ప్రభుత్వమువారికి భాగ మున్నదికదా! అయినప్పుడు యీ ధరలకంట్రోలుపద్ధతిని ప్రభుత్వమువా రములలో పెట్టుదు రని యెవరి కాశ వుంటుంది?

నూలుకమీషనరు

ప్రభుత్వమువారు బహుశా, ప్రజలను జోకొట్టుటకు కాబోలు ధరల కంట్రోలు సభలను పలుమార్లు జరిపి, ధరలను కంట్రోలు చేయుటకు నిశ్చయించకపోయినా, యీ రాష్ట్రములో, యితర అన్ని రాష్ట్రములలో వలెనే, నూలుకమీషనరు (ఒక ఐ. సి. యస్. ఉద్యోగి) గారి నొకరిని నియమించిరి. నూలుకమీషనరుగారు నియమింపబడినతరువాత, అంతవరకు లైసెన్సులు లేకుండా నూలువ్యాపారము చేస్తున్న వ్యాపారు లందరూ, యిప్పుడు లైసెన్సులు పొంది వ్యాపారము చేస్తున్నారు. అచ్చటచ్చట, కొన్నిచేనేతకేంద్రముల నేర్పాటు చేసి, యుద్ధావసరములకు కావలసిన వస్త్రములను నేయించుచున్నారు. యుద్ధపుబట్టలు నేస్తున్న చేనేత పారిశ్రామికులకే మైన అదనపుకూలిదా గిట్టుచున్నవా అంటే, అదీ శూన్యము. మామూలుగ పారిశ్రామికులకు గిట్టుబాటవుచున్న మజూరీలకంటె, చాల తక్కువ మజూరీలనే ప్రభుత్వమువారిస్తూవున్నారు. చేనేత పారిశ్రామికుల కేర్పడిన సదుపాయము లేమున్నవి. అయితే, యిక, వీరి నియామకము, ప్రత్తిని పండించే రైతునకా, నూలునువడికే కూలివానికా, అధికధరలుపెట్టి బట్టలను కొనలేకుండా వున్న పాటక జనమునకా, మిల్లుయజమానులకా, నూలువర్తకులకా, లేక ప్రభుత్వమువారికా లాభదాయకము?

నూలుకమీషనరుగారికి వివిధవిషయములలో సలహా లొసంగుచుండుట కనే యుద్ధేశముతో, ప్రభుత్వమువారు, వివిధ సంఘాలకు చెందిన ప్రతినిధులతో కూడిన ఒక సలహాసంఘమును గత సెప్టెంబరు నెలలో నియమించిరి. ఆసంఘము నియమింపబడినదని ప్రభుత్వమువారు ప్రకటించినప్పుడు, సంఘము పని చేస్తుందని, ప్రజలకు సహాయపడుతుం దని, ఆనాడు చేనేతపారిశ్రామికు లందరూ ఆశపడ్డారు. అయితే ఆసంఘమును ఒక సారియైనా సమావేశపరచలేదు. ప్రజలకు సహాయము చేయూర్చాలనే సంకల్పమే ప్రభుత్వమువారి కుంటే, యిప్పుడైనా ఆసంఘాన్ని సమావేశపరిచి పని చేయించవచ్చు.

చేనేతవిచారణసంఘం

చేనేతపరిశ్రమకు, మిల్లుపరిశ్రమకు గల పోటీని విచారించి, చేనేతపరిశ్రమరక్షణ కనువగు మార్గములను సూచించవలసిన దని, 1940 వ సంవత్సరములో, కేంద్రప్రభుత్వమువా రొక విచారణసంఘము(Fact rinding Committee) ను నియమించిరి. సంవత్సరముక్రిందటనే, కమిటీవారు తమ రిపోర్టును ప్రభుత్వమునకు అందజేసినట్లు ప్రకటింపబడినది. ప్రభుత్వమువా రానివేదికను ప్రజల కెరుకపరచనికారణ మేమి?

5 లక్షలగ్రాంటు

చేనేతపరిశ్రమోద్ధరణ కని కేంద్రప్రభుత్వమువారు, గత 8 సంవత్సరములనుండి యిస్తూవున్న విరాళమునుండి, యీరాష్ట్రానికి సగటున యేటా రు 68000 గ్రాంటు వస్తూవున్నది. ఈ గ్రాంటుసహాయముతో సాగింపబడుచున్న రాష్ట్రచేనేతసహకార సంఘము, గ్రామచేనేతసహకారసంఘాలు చేనేత పారిశ్రామికుని ఆర్థికాభివృద్ధి కెట్లు తోడ్పడినవి? సహకారసంఘాలున్న యీనాడు, చేనేతపారిశ్రామికునిస్థితి ఏమి కటికంటె యెట్లు మెరుగు? ఆనాటికంటె యిప్పుడేమైనా తక్కువపనికి హెచ్చుచేతనములు గిట్టుచున్నవా? చౌకమరబట్టపోటీ తగ్గినదా? తమకు కావలసిన నూలుకుగాను, చేనేతపారిశ్రామికులు, పెట్టుబడిదారులచే సాగింపబడుచున్న నూలు మిల్లులమీద ఆధారపడక తప్పినదా? యీరాష్ట్రములో గల మగ్గములలో కనీసము 10 వ వంతైనా పావుకార్లనుండి తప్పించుకొని, స్వతంత్రముగా సంఘాలలో జేరి పనిచేయకల్గినవా? ఈ మాత్రముసదుపాయములు చేనేతపారిశ్రామికులకు కలుగినప్పుడు, యీ 5 లక్షల రూపాయల గ్రాంటును, యింకొకవిధముగా వినియోగించేదానికి ప్రభుత్వమువా రెందుకు ఆలోచించకున్నారో తెలియకున్నది.

చేమగ్గాలకు ఖద్దరు సరఫరాయగునా

అన్నివేళలందు, అందరూ, సాధ్యమైనంతవరకు స్వసహాయముమీద ఆధారపడా లి. చేనేతపారిశ్రామికున కున్న బాధలలో ముఖ్యమైనది, నూలుకుగాను పెట్టుబడిదారులచే సాగింపబడుచున్న మిల్లులమీద ఆధారపడియుండుట. ఈ బాధను తొలగించుకొనాలి. అయితే యెట్లు సాధ్యము కాగలదు?

పెద్దపెద్ద ఆర్థికశాస్త్రవేత్తలు కూడ, చేమగ్గాలు ఖద్దరునూలుమీద ఆధారపడివుండాలి అన్నారు, అంటూవున్నారు కూడాను; చాలినంత ఖద్దరునూలు సరఫరా లేకపోతే చేనేతపారిశ్రామికులుకూడా వడకడము ప్రారంభించాలని చెప్పడము కూడ విన్నాము. వడుకువారి కంత కూలి గిట్టుచున్నదో పై అంకెలను చూచినవారికి తెలిసియేయున్నది.

ఇంతేగాదు, ముఖ్యమైన యింకొక విషయము గ్రహించాల్సియున్నది. ఒక చేమగ్గమునకు, ఒక దినము పనినిమిత్తము పడును పేకకు కలిసి 3 నుండి 4 లడ్డీల నూలు అనగా 840 × 10 × 4 గజముల దారము కావలయును. సాధారణముగా రెండు గంటలకాలము వడికితే 840 గజముల దారము తయారగును. ఈ విధముగ రోజుకు రెండుగంటలు తప్పకుండా వడికే రాట్నములు 40 వుంటేనే ఒక మగ్గమునకు ఒక దినానికి సరిపోయే ఖద్దరునూలు తయారగును. చేమగ్గము లన్నియు ఖద్దరునూలుమీదనే ఆధారపడవలసి అనేది చాలతక్కువసంఖ్య కల్గిన మగ్గము లన్న రైతుగ్రామములందు సాధ్యపడవచ్చును. కాని 10 వేల మగ్గములు కల్గియున్న చీరాల, పేటపాలెం వగైరా గ్రామములలో, మగ్గము లన్నింటికి ఖద్దరునూలు యెట్లు సరఫరాకాగలవు? ఆ గ్రామములలో వున్నవారిలో హెచ్చునుండి చేనేతపారిశ్రామికులు, తతిమావారు చేనేత పరిశ్రమకు సంబంధించిన వివిధ ఉపవృత్తులందు (వడుకుపరిశ్రమ గాక) వ్యాపారములందు నిమగ్నులైయున్నవారు. కొద్దిగా రైతు లున్నారు. 10 వేల మగ్గాలకు సరిపోవు ఖద్దరునూలు తయారు కావాలంటే, ఆరోజు, యీరోజు జనక, 400 వేల రాట్నములు సాగినకదా? చీరాల మొదలగు పెద్ద చేనేతకేంద్రములలో లక్షలకొలదిమంది వడుకుపరిశ్రమను ఉపవృత్తిగా గైకొనువారుందురా? వుండరు. అయినప్పుడు గ్రామములకు మరలవలయుననగదా! గ్రామములలో యెవరు, లక్షలకొలది రాట్నములను సాగుబడిచేయించి, తయారైనఖద్దరునూలును పెద్దపెద్ద కేంద్రములలో వున్న చేమగ్గములకు సరఫరా చేయునది? గాంధిమహాత్ముని చేత నెలకొల్పబడిన అఖిలభారత చరఖాసంఘమే, యిప్పటికి షుమారు 20 సంవత్సరములనుండి పని చేస్తున్నా, చీరాల మొదలగు పెద్ద కేంద్రాలలో, పెద్ద కద్దరు ఉత్పత్తిశాఖలను యేర్పాటు చేయలే దెందువలన? కొద్ది మగ్గము లున్న రైతుగ్రామములందుమాత్రమే చరఖాసంఘపు ఉత్పత్తిశాఖ లేర్పడినవి. ఈ పరిస్థితులలో చేనేతపారిశ్రామికు లాగ్రామములకు మరలిపోవలసినవి, లేక, ఖద్దరు ధరించువారా? ఏది సాధ్యమవుతుంది?

ఖద్దరునూలు వాడితే మిల్లుపోటీ లేదు

ఒకవేళ సాధ్యమైతే, చేమగ్గా లన్నియు ఖద్దరునూలునే వాడుటకు ప్రారంభించవచ్చును. ఈ రోజున వున్న చౌకమిల్లుబట్ట పోటీ ఆరోజున మాసిపోతుందా? యిప్పుడు చౌకమరబట్టలను ధరిస్తూవున్నవారందరూ, ఆనాడు మిల్లువస్త్రములను వాడడము విరమించెదరా? లేక దేశములోని బట్టలమిల్లులన్నియు, మూయబడునా? నూలుమిల్లులన్నియు పనిచేయడము అగునా? కడదేశములనుండి బట్టలు, నూలు బొత్తిగా దిగుమతి కావా, ఇందుకు ప్రభుత్వం ఎందుకైనా అంగీకరిస్తుందా? ఇందులో యేదీ కాస్తయు చేమగ్గాలకు యథాప్రకారము మిల్లుపోటీ తప్పదు.

సొంతనూలుమిల్లులు స్థాపించుకోవాలి

ఏ పరిస్థితులలోను చేమగ్గాలు నూలుకుగాను పెట్టుబడిదారుల మిల్లులమీద ఆధారపడరాదు. చేనేతపారిశ్రామికు లందరూ నూలుకుగాను సొంతమిల్లులను స్థాపించుకోవాలి. కరువుకు దాసులైన చేనేతపారిశ్రామికుల కిది సాధ్యమా అంటారు; ప్రభుత్వముయొక్క సహాయ ముంటే, యిది సాధ్యముకానిపని కాదు. ఇప్పటికి 7, లేక 8 సంవత్సరములనుండి యిండియాగవర్నమెంటువారు యేటా యిస్తూవుండిన 5 లక్షల రూపాయల విరాళమును, చేనేతపారిశ్రామిక లార్థికాభివృద్ధికిగాని, మిల్లుపోటీని తగ్గించుటకుగాని, ఉపయోగపడని వివిధ కార్యవిధానాలమీద వినియోగపరచడము కంటె యిప్పటికండియైనా యిట్టి స్థిరరూపకమైన కార్యములకొర కుపయోగించుట మంచిదికాదా? చేనేతపారిశ్రామికుల నిరుద్యోగనివారణకని రాష్ట్రీయప్రభుత్వమువారు యేటా తమకు నప్పిన యేకార్యకలాపములమీదనో కొంతసొమ్మును వ్యయపరుచుచున్నారు. అట్టి విరాళములను మిల్లుల స్థాపనకై వినియోగించుట చేనేతపారిశ్రామికులకు లాభదాయకము.

(5) గలిజేరు కల్గు పాలలో కాచి యిచ్చినచో జ్వరము పోగొట్టును—

(6) పునర్నవా కషాయము, యష్టిమధుకకల్కము, వీటితో ఘృతమును తయారుచేసి తులము మాత్రగా సేవించినచో మద్యపానమువలన గలుగు ఉపద్రవము లన్నిటిని నశించును.

(7) పునర్నవాశాకమును భక్షించినచో మలబంధమును పోగొట్టి కాలవిరేచనమగును.

(8) పునర్నవా మూల, కల్కము, తండులోదకముతో(బియ్యపుకడుగునీళ్లతో) సేవించిన, విషోపద్రవములను పోగొట్టును,

(9) పునర్నవామూలము, శోంఠి, కచ్చూరము, వీటియొక్క కషాయము అనువాతమునరోగమునందు మిక్కిలిగుణము నిచ్చును.

అమ్మకము

ఒక ఫ్రేథ్ బేరిన్ బాయిలరు 120 వర్కింగు ప్రెషరు. రేటింగు 732 చిమ్నీతో సహా మంచి వర్కింగు ఆర్డరులో వున్నది. దీనికి సంబంధించిన మార్పులు క్రాసు కాంపౌండు స్టీము ఇంజను. రివల్యూషను 80. వివరములకు

వాకాటి సంజీవిశెట్టి,
పుస్మాను సాహెబుసేటు, నెల్లూరు.

దగ్గు, పడిసెము, గొంతునొప్పి మున్నగు బాధలను నిర్మూలించి రొమ్మును, ఊపిరితిత్తులను కాపాడుటకు జామా ఆయిల్ దివ్యౌషధము

లక్ష్మీ బ్రాండు
(రిజర్వుడు)

భూమా అమృతం
అన్నివాపులను శీఘ్రముగ పోగొట్టును

అమర్‌చంద్ శోభాచంద్, P. T. Madras

జమున
మూలికా మలం

పుండ్లు, కోతలు, కాల్పులు, గజ్జికర్చాన్, వద్రి, మూలవ్యాధి, నొప్పులు, వాపులు, రక్తగడ్డలు, యివి అని అనకనే సమస్తచర్మవ్యాధులను మాన్పుటయందు దీనికిమించినది వేరేలేదని హిందూదేశమందంతటను ఖ్యాతి గాంచినది. జమున అన్నిచోట్ల దొరుకును.
పెద్ద డబ్బి 12 ఆణా చిన్న డబ్బి 2½ ఆణా
పిళ్లై కెమికల్ వర్క్సు, గుంతకల్.

మెక్‌స్టోలా ఒత్తిడి, ఎంతశాలదుంపైనా, ఎకారణంచేత నిరిచిపోయిన దానికి ప్రశస్తమైన మందు. రూ. 3/-

సిఫిలినో యిటువంటి నవనాడీవ్యాధినైనా నిర్మూలించగల మహౌషధం. రక్త శుద్ధిచేయును. రూ. 2/10/- ఐ. పి. రు 0-12-0.

విగరాల్ కోల్పోయిన జీవశక్తిని, చేకూర్చి, నపుంసకశక్తిని మరికొరుపులు హృదయదౌర్బల్యాన్ని పోగొట్టును. ఇంద్రియస్థలన్నిని పోగొట్టి, కొత్తశక్తిని కల్గించి సంపూర్ణసౌభాగ్యాన్ని అనుభవించుటకావశ్యమైన బలాన్ని చేకూర్చును రూ. 2-12-0.

కస్ట్రిలో ప్రశస్తమైన మందొకటి. శాశ్వతముగా నిలువుటకు రూ. 4-0-0. శాశ్వతం రూ. 2-0-0, ఐ. పి. అణాలు 12.

HIMALAYAN RESEARCH LABORATORY,
SIRAJGANJE, :: BENGAL.

Allenburys
Glycerine & Black Currant PASTILLES

మీ గొంతుకకు అలెంబరీస్ పాస్టిలెస్ వాడుము.

P3. i. 87

EARN MONEY

DO YOU WISH TO EARN good income independently? Then read Industrial Encyclopedia of India. Brand new book useful for every man engaged in business or wishing to start his own business, best and cheapest encyclopedia and reference book published in India, filled to the brim with solid matter. Nearly 5000 tested Formulas disclosed. All the world trades, home industries, professions thoroughly discussed in details.

Brief contents:--Manufacturing 50 different cements, bleaching and dyeing, soap making, Electroplating, candles, glass making, 150 house-hold articles, Vinegar making, phenyle and other disinfectants, polishes and lubricants. Scented oils and toilet preparations. Inks, office appliances, toy making, 100 famous patent medicines, 200 pharmaceutical preparations. 60 laboratory receipes, imitation articles making, oil refining wealth from waste fruit canning and preserving. Agriculture and many other Industries, and paying professions, nearly 500 pages. Full satisfaction or money back. Price Rs. 5/- plus postage. M (2-82)

COMMERCIAL SYNDICATE,
No. 8, Chowk Mati, LAHORE.

MALARIDOL
TRADE MARK
14 దినములలోనే దీర్ఘకాలము నుండియున్న మలేరియా జ్వరమునుగూడ నివారణ చేయును. ఇందు క్వినైన్ లేదు.
పిల్లలు, స్త్రీలుగూడ నిరపాయముగా సేవింపవచ్చును.
ఆంధ్ర, దక్షిణమండలములకు సోల్ ఏజంట్లు:
లివర్‌పూల్ & కంపెనీ,
రాజమండ్రి
JAMBU & CO
MADRAS

క్రిమిరోగము

క్రిములు బాహ్యములనియు, అభ్యంతరములనియు రెండువిధములు. చర్మవ్యాధులకు కారణము లగునవి బాహ్యము లనియు, అంత్రములలోను, ఊపిరితిత్తులలోను వుండునవి అభ్యంతరములనియు చెప్పబడుచున్నవి. ప్రస్తుతము అంత్రములలో నుండు క్రిములను గూర్చియె చెప్పబడుచున్నది. యీక్రిములు నాలుగువిధములు.

ఒకరకము నవారులాగున ఉండును, తలవైపున సన్నగ వుండును. 10 లేక 12 అడుగు లుండును. పక్వాశయమున చుట్టలు చుట్టుకొని యుండును. వీటినుద్గు పందిరూపము ద్వారా పక్వాశయమున ప్రవేశించి వృద్ధి చెంది పెరుగును. యిందులోనే ఒకరకము 26 అడుగుల పొడవుగూడ వుండును. యివి చేపలను తినుటవల్ల లోపల ప్రవేశించి వృద్ధి చెందును.

(2) రెండవరకము వర్తులాకారముగ నుండును. రెండువైపుల కొనబారియుండును. సుమారుగ నుండును. వానపాములాగున వుండును. 10 లేక 16 అంగుళముల పొడవుండును. యివిగూడ పక్వాశయము నాశ్రయించి వుండును. యెలుకలు వగైరా జంతువులు తినినపదార్థములు తినుటవల్ల లోపల ప్రవేశించి వృద్ధిపొందును.

(3) యీరకపుక్రిములు సన్నగ దారమువలె నుండును. అంగుళము మొదలు అంగుళము న్నరవరకు పొడవుండును. ఇవి మలాశయమునం దుండును. యివి నీటిద్వారా ప్రవేశించును.

(4) యీరకపు క్రిములు పక్వాశయమునం దుండును. అరఅంగుళము మొదలు అంగుళమువరకు పొడ వుండును. యివి బొడ్డగసులలోను, కాఫీతోటలలోను పనిచేయువారల శరీరములో ప్రవేశించును. అచ్చట వృద్ధి పొందును.

1, 2 రకపుక్రిము లుండినచో కడుపులో నొప్పి, అతి ఆకలి, లేక ఆకలిలేకుట, విరేచనము సరిగ కాకపోవుట, ఒకపుడు విరేచనములగుట, ముక్కుదురద, ఆసనము దురద, నోటివెంబడి నీరుకారుట, వాంతులగుట మొదలగు గుణములుండును. తలనొప్పిఉండును. మూర్ఛగూడ రావచ్చును. పైగుణములు కనపడి, మలమును పరీక్షించిన క్రిములో భాగము గూడ కనుపడిన నిర్ధారణగ క్రిమిరోగ మని తేలును.

మూడవరకపు క్రిములవల్ల ఆసనముదురద, అల్పచమానము యొక్కువగుట, స్త్రీలలో ప్రదరము సంభవించును. యీక్రిము లున్న యెడల మలములో కనుపడుచునేయుండును.

నాల్గవరకమున్న యెడల పాండురోగము వచ్చును. క్రిములు జాస్తిగ నున్నయెడల పాండురోగము జాస్తియగుటయె గాక ముంజేతులమీద, చేతులమీద, దద్దురులుగాని, బొబ్బలుగాని, లేక చెమటకాయలవంటి పొక్కులుగాని పుట్టును. ఈ రెండు కలిసియున్న యెడల వ్యాధి తేలును.

ఒకటి రెండురకములకు మొదటిదినమున విరేచనౌషధము యివ్వవలెను. రాత్రిపూట తేలికఆహారము తీసుకొనవలెను ఉదయమునే దాడిమవేరుపట్టకషాయము నూనెకలిపి తీసుకొనవలెను.

దాడిమవేరుపట్ట అప్పుడు తీసినది కావలెను. మూడవరకపు క్రిములకు విరేచనౌషధము లిచ్చుటయె.

నాలవరకమునకు మొదటిదినము విరేచనౌషధము యివ్వవలెను. రాత్రివేళ ఆరుగంటలకే తేలిక ఆహారము తీసుకొని ఉదయము మోదుగగింజలమార్ణము రెండుగ్రెయినులు తేనెలో కలిపి తీసుకొనవలెను. మరుసటిదినము విరేచనౌషధము తీసుకొనవలెను, తరువాత ప్రతిదినము ఉదయమున పరకడుపున రెండుగ్రెయినులు మార్ణము తేనెలో తీసుకొనవలయును. యిటులు మూడువారములు తీసుకొనవలెను.

గృహవైద్యం
ఆయుర్వేద వైద్యుడు

పునర్నవా (గల్జేరు)

ఇది ముఖ్యముగా మూడువిధములుగ గాన వచ్చుచున్నది. ఎరుపు, తెలుపు, నీలి రంగుపువ్వులుగలవి.

English:—Spuading Hog-weed.
Tamil:—సూకరత్తై.
Telugu:—గలిజేరు.

కటురసము, కషాయ అను రసముగలది. ఎర్రగలిజేరు, తిక్తరసము కటుపాకముగలది. యివి ముఖ్యముగా, శోథ, పాండు, వాతశ్లేష్మరోగములు, విషము, ఉదరము, వీటిని పోగొట్టును. అగ్నిని వృద్ధిచేయును. మూత్రలమగు ద్రవ్యములలో యిది శ్రేష్ఠమయినది. గ్రాహ్యాంశము: సమూలము —

ప్రయోగములు:—

(1) క్షుద్రజ వ్రణమునందు దీనిపళ్లను, పెరుగుమీది తేనెతో చక్కగా నూరి లేపనము చేయవలయును.

(2) శోథ(వంజ) రోగమునందు పునర్నవాకషాయమును 2 ఔన్సుల చొప్పున దినమునకు మూడు పర్యాయములు యివ్వవలెను. ఉప్పులేకుండా చప్పిడి పథ్యము పెట్టవలయును.

(3) అశ్మరీరోగమునందు (Stone in the blodder) పునర్నవ, కొండపిండి చెట్టు, వీటియొక్క కషాయమును సేవించుట మంచిది—

(4) పునర్నవా, శొంఠి వీటియొక్క కల్కమును పాలతో శోథయందు సేవించిన గుణము గలుగును.

జ్యోతిషాచార్య

ప్రొఫెసర్, యం. వి.

దగ్గు ఉబ్బసము ఆయాసముమరియు సకలమైనశ్వాసకోశవ్యాధుల మీదను

అమోఘముగా పనిచేయును

కాశ్మీర్

అన్నిచోట్లదొరకును

డిస్ట్రిబ్యూటర్లు: ఈశ్వరఫార్మసీ, పో. బా. 127, మద్రాసు.

రావుసాహేబు ఆదుర్తి రామారావు

విద్యావర్ధక ధర్మము:

ఉపకారవేతనములు (Scholarships)

ప్రాథమికశాలలలోను, కళాశాలలలోను

విద్యానైపుణ్యముల (General, Technical or Professional) సర్వసంపద గల్గుటకు ఇంగ్లీషుజు శాఖలో (ప్రథమశాఖ) అవివాహితులైన ఆంధ్ర వేద విద్యార్థులకు (స్త్రీలు కూడా) ఈ ఏకాదమిక్ సంవత్సర ప్రారంభమునుండి, ఉపకార వేతనములు (Scholarships) ఇరువదిపైగా ఒసగబడును. విద్యార్థి క్రమమైన అర్హతను చూపుచున్నచో విద్య పూర్తియగువరకును సహాయమును పొందగలడు.

కాబట్టి నిర్ణీత ఫారములో సర్టిఫికెట్లతో సహా దరఖాస్తులు 30-6-43 లోగా దిగువ యడ్రెసుకు పంపవలెను. ఫారములకు దిగువ అడ్రెసుకు వ్రాసితెప్పించుకొనవచ్చును.

దామెర్ల వెంకట్రావు,

ఎమ్. ఎ. ఎల్. టి. మేనేజింగ్ ట్రస్టీ,

దామెర్లవారి యిల్లు, రాజమండ్రి.

సంతాన నిరోధం 'దంపతి-సఖి' శాశ్వతనిరోధానికి రు 4/4. తాత్కాలికం రు 1/8.

ఋతు స్రావం, శుభప్రసవం—'చంబకి-తైలము' యింగళాలం నుండైనా, ఏ కారణంవల్లనైనా నిలిచిపోయిన ఋతు స్రావాన్ని 24 గంటలలో చేరుస్తుంది. రు. 2/12, చికిత్కకూడా చేయబడును. వి. పి. అ. 12 అధికం.

సత్తువ 'మదన బలామృత రస్యక్' కోల్పోయిన బలము, జ్ఞాపకశక్తిని, తిరిగి చేకూర్చి క్రొత్త రక్తాన్ని పట్టించును. రు. 2/8, వి. పి. అ. 12 అధికం.

Kaviraj. M. KAVYATIRTHA (A. P.)
70, Cornwallis St., Calcutta.

నోట్లు: మిల్లర్ అండ్ మిల్లర్ 1/157 రాయ్పేట, మద్రాసు.

మెనోస్ గర్భధారణంవల్లగాని, లేక యేకారణంవల్లగాని దీర్ఘకాలంనుండి, నిలిచిపోయిన ఋతుస్రావాన్ని, 'రితువ్రత క్షితి' (గర్భస్థమెంటు రిజిస్టర్డు) ఒక్క రోజులో తిరిగి చేరుస్తుంది. రు 2/8, సంతాన నిరోధం-'పర్యతి' శాశ్వతం పొందటానికి రు. 3/-, తాత్కాలికం రు. 1/8/-, వి. పి. 0-12-0.

Kaviraj. R. CHAKRAVORTY, Ayurvedsastri (A. M.) Bhowanipur. Calcutta.

స్టాకిస్టులు:—అప్పా కో, నైనాబజారు, మద్రాసు.

ఋతుస్రావం ఏకారణంతోనే నిలిచిపోయినను "ఋతుదేని" (రిజిస్టర్డు) 6 గంటలలో పరిష్కరించును. రూ. 2/8. వి. పి. అ. 12.

సంతాననిరోధానికి "ఉదయిని" ప్రక్షిప్తమైన. తాత్కాలికం రూ. 2 శాశ్వతం రూ. 3/8/-

Kaviraj S. K. Chakravorty, F.D.S. (M. A. V.) Sirajgunj, Bengal.

నిక్సాల్

డాక్టర్లు ఎందుకు పుచ్చుకోమంటారు

స్త్రీ పురుషులకు ఆరోగ్యంగాను, బలంగాను వుంచుతుంది. ఇది బలహీనత, నపుంసకత్వములను పోగొట్టి సంసార సౌఖ్యము నొసంగును. ఎంతమాత్రము హానిచేయదు. అన్ని ఋతువులలోను సేవించవచ్చును. యితర సామాన్య బలవర్ధక ఔషధాలకు పలే జీర్ణకోశాన్ని పాడుచేయుదు. సాధారణంగా మూడువారాలలో అద్భుత సుఫలాల నిచ్చును. మీరే చూడండి. పెద్దసైజు రు. 8/- చిన్నసైజు రు. 3/4/- పురుషులకు మరియు పంచదార పూత, స్త్రీలకుమందు బంగారు పూత పూయబడినది. సోల్ ఏజెంట్లు:

NASH & ELLIS,
(3) Prospect Chambers annexe
Fort, Bombay.

రెడ్డి అండ్ కో, (రిజిష్టరు)వారి

కుష్ఠు - సుఖ - చర్మ బొల్లి -

ఔషధములు ఏల ప్రశస్తమైనవి? 22 సంవత్సరముల అనుభవముండుటచే, ఇట్టి దీర్ఘవ్యాధులకు మొట్టమొదట చికిత్సకని పెట్టి, వేనకువేల రోగులను ఆరోగ్యవంతులుగా చేయుటచే.

వివరములకు:—
రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు) గోపాలపురము, (వయా) రేణుకు, తూర్పుగోదావరిజిల్లా.

ఉత్తమిలి

(2వ వేజీ తరువాయి)

రంటతనకోసం. తండ్రి చచ్చిపోయాడా కాతనకి చూపే లేకపోయిందంట. తరవాతేనా, వండలమీద నేతి వ్యాపారం కనక మొగడిక్కు లేకపోవడంలోటుగా కనబడి, హఠాత్తుగా మనస్సు కలిగిపోయిందంట. కచ్చితంగా చెప్పేసిందంట తల్లికి. ఈసందుబాట్లో చూశారంట యెవరెవరో; కాని, కులదేవత కనక, శ్రీకృష్ణులవారు, తనవంటి తిమ్మన్నని జతకలిపారంట తనకి" అంది, బులిపిస్తూ.

గోవిందమ్మ యథాప్రకారంగా కూచుని "తరవాత?" అనడిగింది.

"తరవాతా, తరవాతా?" అంటూ యాదాలాభంగా నారమ్మ అటూ యిటూ చూడగా "యింటికి వెళ్లిపోతున్నా నమ్మగారూ" అంటూ వచ్చి పాలికాపుకుర్రాడు దూరాన యెదురుగా నుంచుని వున్నాడు.

"వస్తా నుండవమ్మా" అంటూనే గోవిందమ్మ వాడితో చక్కాపోయింది.

17

రెండుమూడు గిడియల పొద్దుమాత్రమే వుంది.

పిల్లగాలికి వూగిసలాడుతున్న రాచవుసిరిక చెట్టు వసారాగోడమీద అడిషిలిం ప్రదర్శిస్తోంది.

పసుపుల పాకమీద, అంతటా, బూడిదిసుమ్మడిపళ్లు స్ఫటికశివలింగాల్లాగ మెరుస్తున్నాయి.

వర్ల నూతిపక్కని, మునగచెట్టుకి కట్టివున్న లేగదూడ, పాలికాపు అప్పుడే వేసిన చెంగలిపరకలు పుటుకూపుటుకూ కొరుకుతోంది.

చలవచేసిన తెల్లబట్టల గుట్టలాగ పాకలో పడుకుని, పడమటావు నెమరువేస్తోంది.

పిడకలూడ దంతా అలుముకుని వున్న బీరపాదు మొహీరీలు విజ్జల్లుకున్నట్టు గుత్తులుగా పువ్వులు విడుస్తోంది.

బట్టలపిల్లి యెలకలకోసం గడ్డిమేట దగ్గిర కూడుపేసు కూచునివుంది.

పెరడంతా తిరిగి, కడుపునిండా తిని. నూతిపట్టెలో నీళ్లు తాగి, కోడిపెట్టలూ పుంజూ గూటికి చేరుకుంటున్నాయి.

నెరుపుగట్టున వున్న రాచిట్టుమీదికి, కడుకురు 'బొయికురు మని రొదచేస్తూ, కందలూ వేలూ కాపలు చేరుకుంటున్నాయి

గోవిందమ్మా నారమ్మా కూడా యెసట్లు పడేసుకునే సమయం అది.

ఆవుకి చిట్టూ తవుడూ పెట్టి, గోవిందమ్మ పాలుకూడా తీసే సమయం అది.

ఈసంగతి జ్ఞాపకం చేసి "మరి పోతా" నంటూ లేచినుంచుంది నారమ్మ; కాని గభీమని ఆమెని పొదివిపట్టుకుని "తరవాత యేం జరిగిందో అది కూడా చెబితే గాని వెళ్లనివ్వ" నంటూ మళ్లీ కూచోబెట్టింది గోవిందమ్మ.

"కాసూ కూడ దంటే నాతోపాటికక్కడే బోంచేస్తువు గాని" అనిన్నీ చెప్పిందామె.

దానికి "మా మ్మే, మాతల్లే" అంటూ తన సంబరం కనబరిచి "సప్పెకు గింజలు పొంచుకోడం యెంతసేపూ? పోనీ, కొంచెం పొద్దొయినా, ముచ్చటపడుతున్నావు కనక, పడుదుపిల్లవు నువ్వు వించే తప్ప నాలో శీర్ణం చేసుకుంటే యేమందం కనక, జరిగిందంతా నీకు చెప్పే వెళతాలే అమ్మా" అంటూ సరిగా కూచుంది నారమ్మ.

"మాయింటో బోం చెయ్యకూడదూ అత్తా?"

"ఏం బోంచేస్తే? అక్కడ పది కూరలూ పది పిండివంటలూ మించిపోతున్నా యనా నువ్వింత ఆదరంగా పిలుస్తూ వుంటే కాదనడానికి?"

"మరింకేం?"

"ఈపూటకి పోనియ్యమ్మా, పాడుచేసుకుంటే నాకేం లాభం, నీకేం లాభం, పొద్దున్న చేసుకున్న కూరా పులుసూ—"

"అయితే, రేపు తప్పదు మరి" అని గారాం కుడిచింది గోవిందమ్మ.

అది చూసి వొకమాటుదాసీనంగా నవ్వేసి, తరవాత "నాతల్లి, నాతల్లి" అని వూర్ధ్వశ్వాసతో గోవిందమ్మ కణతలమీద పెటికలు విరిచింది నారమ్మ.

చివర "అక్కడ నా తిమ్మన్న యెంత గౌరవిస్తున్నాడో యిక్కడ నువ్వూ అంత గౌరవిస్తున్నావు. మీరిద్దరూ యిలా కనిపెడుతూవుంటే యిక నాకేం లోటూ?" అనడుగుతూ ఆమెని వొళ్లోకి తీసుకుంది.

దీంతో, అడ్డాల్లో బిడ్డ అయిపోయింది గోవిందమ్మ.

ద్వంద్వాతీతమైన శైశవమాధుర్యం వొక్క క్షణకాలం ఆమె మొగాన లాస్యం చేసింది.

తల్లిపోయిన పదేళ్లనుంచీ ఆమె యీనాన్ని వేళం యెరగదు.

మరిచిపోయింది.

కాని, ఆక్షణమూ పరవశ అయివుండి, పుత్తరక్షణాన యా వన వ్యగ్ర అయిపోయింది.

ఆమె చూపుల్లో నల్లగలవలు రూపొందాయి.

"నీకు పాయసం అంటే మహాయిష్టం. చాలామాట్లు చూశాను నేను, సామ్యాలింటో నేనే వున్నాయి, చేస్తా నేం అత్తా?" అంది గోవిందమ్మ.

"అదెందుకు తల్లీ యిప్పుడూ?" అని నైరాశ్యం వటేంచింది నారమ్మ.

"ఆలాకాదు, పెద్దదానవు నువ్వు, తరుచు నమ్మా అంటూ నిన్ను పిలిచి వొట్టిభోజనం పెట్టనా? పచ్చకర్పూరం పలుకులూ అవీ యింటోనే వున్నాయి, మొన్ననే తెప్పించుకున్నాను చెంచయ్యన్నయ్యచేత పొవలాయెత్తు కుంకుమపువ్వు" అంది గోవిందమ్మ, చూపుల్లో తన దర్జా కనబరుస్తూ.

"అన్ని వంటలూ చెయ్యగలవు నువ్వు. భగవంతుడు నాలుగు రాళ్లు కూడా యిచ్చాడు, నీకేం లోటూ?" అని వుబ్బేసింది నారమ్మ.

దానిమీద సరదాపడి సరదాపడి, జంకి జంకి, చూసిమాసి, చివరికి సాహసించి "తిరపతి మ్మెళ్ళడేనా చేసి పంపించిందా అత్తా తిమ్మన్నకి?" అనడిగింది గోవిందమ్మ, పుబలాటపడుతూ.

"చెయ్యనూ చేసింది, పంపనూ పంపిందమ్మా, నేనే చెప్పి చేయించాను; కాని సస్గబియ్యంతో చేసి ఇల్లం పడేసిందికసింత"

"ఇల్లమా? అదేనా కసింతా?" అంటూ విస్తుపోయింది గోవిందమ్మ.

"వచ్చినచావ యి పోయింది నాకు పట్టుకు వెళ్లడానికీ, తిమ్మన్నికి పెట్టడానికీని"

"పుచ్చుకున్నాడా?"

"నాబలవంతాన కూచున్నాడు; కాని రుచా పచా, వొక్క మిల్లిగరిబెడే నోట వుంచుకుని, చెలపరించుకుంటూ కోళ్లముందుకి గెంటేశాడు గిన్నికిగిన్నీ"

ముందు ముక్కుమీద వేలేసుకుని "ముండాసదసం" అంది గోవిందమ్మ.

తరవాత "వంటింటో!" కూచుని తనేం కతికినా చెల్లుతుంది; గాని, కోరుకున్న మొగనమనిషికి పంపడం—సిగ్గూ ఖిడియమూ లేకపోతే సరీ" అంటూ చీదరించుకుంది.

చివరికి "సస్గబియ్యానికీ చెల్లానికీ కవ కలుస్తుందా యెక్కడేనా? అసలు, పచ్చకర్పూరమూ కుంకుమపువ్వూ జీడిమామిడి పుంకులూ సారపప్పూ కిసిమిసిపళ్లూ అచ్చావు నెయ్యీ పడకుండా పాయసం అంటే యేమిటి పాయసం?" అని ఝుమాయించి అడిగేసింది.

"కాదూ తల్లీ?" అని బుగ్గలు నొక్కుకుంటూ అందుకుంది నారమ్మ.

"నువ్వు చెప్పిన వస్తువులు కళ్లతో చూసేనా వుంటేనా అదీ? పల్లెటూళ్లో పుట్టి, పల్లెటూళ్లో పెరిగి, పల్లెటూళ్లో మగ్గిపోతోంది — మోటమనిషి — పోనిస్తూ దాని వూసెందుకు మన కింకా?"

"నేను చెప్పుకోడం కాదు గాని రేపు చూస్తావుగా?"

కొంచెం అహమిక కనపరుస్తూ గోవిందమ్మ యిలా అడగ్గా, "నేను చూడ్డంతో సరిపోతుందా?" అని యెదు రడిగేసింది నారమ్మ.

"మరేమిటీ?" అంది గోవిందమ్మ, చకితయి.

"అది ఆరగించి నేనింటికి పోతూవుంటే పీఠికి పీఠంతా గుమ్మ మనిపోదూ?"

"అంతేకదా?" అంటూ మందహాసం చేసింది గోవిందమ్మ.

"ఆ పరిమళానికి, దారే పోయీవాళ్లంతా నన్ను చుట్టుకోరూ?"

"పులకం;" అంటూ తల అయిమూలగా యెగరవేసుకుంది గోవిందమ్మ.

"అంతేనా?" అని మళ్లీ మొదటికి వచ్చింది నారమ్మ.

"ఇంకేమిటమ్మా! మరీ?" అంది గోవిందమ్మ మెదుకుమాపులు చూస్తూ.

"నాకెందుకు తెచ్చావు కాదని తగువు పెట్టగూ తిమ్మన్నా?"

మొగంమీద మొగంపెట్టి, సాగతీసుకుంటూ నారమ్మ యిలా అడిగ్గా "బాబోయ్" అంటూ ముడుచుకుపోయింది గోవిందమ్మ.

ఆమాటతో తాను బేజా రయిపోయినట్టు నటించబోయింది; గాని భయానికి బదులు ఎంతో సుఖం కలిగినట్టు గుర్తుగా శరీరం పాదాదిశిరఃపర్యంతమూ పులకలు పేటెత్తాయి

ఆర్తికి మారుగా ఎంతో ఆనందం కలిగినట్టు సూచనగా, బాలభానుని అరుణకిరణాలతో ప్రఫుల్లం అయిన తామర మొగ్గలాగ మొగం వికసించింది.

అలాంటి అదృష్టం యెప్పుడెప్పుడని ఉవ్విళ్లూరుతున్నట్టు లక్ష్యంగా, నీటిపైభాగానికి వచ్చి వొక్కమాటు చెంగుమన్న చేడి సమీలలాగ ఆర్ద్రనేత్రాలుచమక్కు మన్నాయి.

"హాయ్‌హాయ్" అనబోతున్నట్టు చిమ్మాంగా, కంఠెదవులు స్ఫురించాయి.

ఇదంతా పరకాయించి, "పత్రితల్లీ" అంటూ గోవిందమ్మ మొగం నిమిరి, తాపీగా ప్రారంభించింది నారమ్మ

"డబ్బుండడం కాదమ్మా ప్రధానం ఖర్చుపెట్టడం చేతకావాలి. పిండివంటలు చెయ్యడం చేతకావడం కాదమ్మా ముఖ్యం రుచి తెలవాలి. తాను తినడం కాదమ్మా గొప్ప వొకళ్లకి పెట్టాలి"

"నిజమే" అంది గోవిందమ్మ.

"పెట్టడంలోకూడా మళ్లీ తారతమ్యాలున్నాయి. కడుపు మాడి చచ్చే బీదవాళ్లకి పప్పూ పులుసూ వేసి తిన్నంతా అన్నం పెట్టాలి; గాని నారమ్మని కాస్త అరిసెముక్క చేతిలో పడేసి పొమ్మంటే యేమి సుఖమూ? అల్లుణ్ణి తీసుకువచ్చి రకరకాల పిండివంటలు చేసిపెట్టాలి; గాని పప్పూ కూరా పెట్టి మరి దయచెయ్యి అంటే—"

"సిగ్గుసిగ్గు" అంటూ నోరు మూసుకుంది గోవిందమ్మ.

"అవునుగదా? మరి నీవంటి బంగారు బొమ్మ "రాజా" పాయసం చేసి నవమన్మథుడివంటి మాతిమ్మన్నకి—అబ్బా! అబ్బా! అరుచి తలుచుకుంటేనే నోరూరిపోతోందే మాతల్లీ! భావించుకుంటేనే ఆపరిమళం మత్తెక్కిస్తోందే మామ్మా"

అన్యవధానంగా ఇలా అని గోవిందమ్మని సమర్థించగలిం చుకుంది నారమ్మ.

"తాను తిమ్మన్నా యేకకంఠంలోనే ఆ పాయసం పుచ్చుకుంటున్నట్టు భావించుకుని, ఆకాగెటనే నిర్భరానందం అనుభవించింది గోవిందమ్మ.

సోవియట్ ఆర్థిక నిర్మాణం

రచన: జె. జోషీ

అనువాదం:

శ్రీ యస్. వి. ఎస్. ప్రసాదరావు

(గతసంచిక తరువాయి)

ప్లానులను ఎలా వేస్తున్నారు? అనే విమర్శనానికి ఉదాహరణగా ప్రతిసంవత్సరం పరిశ్రమలలో వేసేప్లానులను తీసుకోవచ్చు. సంవత్సరమున కొకసారి ప్లానులను వేసేపద్ధతి నమలులో పెట్టుటయేగాక, మూడుమాసముల కొకసారికూడా ప్లానులనువేస్తున్నారు. సంవత్సరప్లానులో ఈమూడుమాసముల ప్లాను ఒకభాగంగా ఉంటుంది. కాబట్టి ఆచరణలో నిర్మాణయుక్తంగా పనిసాగుతోంది. క్రొత్తసంవత్సరానికి ప్లానులు ఆరు ఏడు నెలలు ముందుగానే ప్రారంభిస్తారు.

మొత్తంమీద దీని నొకభాగంగా అంగీకరించి భావికార్యాచరణకు పూనుకుంటుంది. ఏయేపరిశ్రమలు వెనకబడియున్నవి. ఎందువల్ల వెనుకబడియున్నది, ఏయేపరిశ్రమలు ప్లానుప్రకారం కార్యక్రమాన్ని జయప్రదంగా నడుస్తోంది, ఏయేమార్గముల ననుసరించినందువల్ల పనిచురుకుగా సాగుతోంది, మొదలైన విమర్శల నన్నీ ప్రభుత్వం పరిశీలించి తగిన మార్గముల నన్వేషించుట ద్వారా దేశమందంతటా పని ఒకపద్ధతి ప్రకారం జరుగుతోంది.

ఫలితములను క్రోడీకరించుటతోను ప్రభుత్వము తృప్తిపడక తరువాత సంవత్సరాలలో ఎలా పని చేయవలసిందీకూడా ప్రభుత్వం నిర్ణయిస్తుంది. సోవియట్ రష్యాప్రభుత్వ విధానం పదకొండవ సూత్రములో ఆర్థిక నిర్మాణపద్ధతులనుగూర్చి ఈవిధంగా ఉంది.

"సోవియట్ రష్యా, ప్రజల ఆర్థికజీవితము ముందుగానే నిర్ణయించబడి, ప్రజల సంపదను అభివృద్ధిచేసి, కార్మికుల పరిస్థితులను బాగుచేసి, వైజ్ఞానికాభివృద్ధిని కల్గించే నిమిత్తం, స్వాతంత్ర్యాన్ని కాపాడి అభివృద్ధి నిరోధకులను ఎదుర్కొనే ఉద్దేశ్యం ప్రభుత్వం జాతీయఆర్థిక నిర్మాణసంఘ సలహాల నుపయోగించుతారు."

అభివృద్ధి చేయడమే

ఈ పద్ధతిలోని ప్రతి అంశం ఈపై ఆశయాలకు లోబడే ఉంటుంది.

ప్రభుత్వమువారిచ్చే ప్రతిప్రాథమిక కార్యక్రమం అన్నిపరిశ్రమల పరస్పర ఐకమత్యానికి ఆధారంగా ఉంటుంది. ఇనుము ఉత్పత్తిని అభివృద్ధిచేసే కార్యక్రమానికి, ముడి ఇనుము బొగ్గు ఆధారంగా ఉంటాయి. బడిపిల్లల హాజరు ఎక్కువ కావాలంటే, క్రొత్తగా బడికివచ్చే పిల్లలకు క్రొత్త భవనాలు, ఉపాధ్యాయులు, పుస్తకాలు, నిధులు, మరుగుగానే ఆలోచించి, ఏర్పరచాలి. ఈ ప్లానింగు కార్యక్రమంయొక్క ముఖ్యోద్దేశం సరియైన అంచనాలను ముందుగా వేసి ఆర్థికవైజ్ఞానిక శాఖోపశాఖలను అభివృద్ధి చేయుటయే.

ప్రాథమిక కార్యక్రమాన్ని నిర్ణయించే ముందు, ప్లానింగు కమీషన్ వారు, ప్రభుత్వంవారుకూడా, అందుబాటులో నున్న సమాజసంపదను, అప్పటికున్న ఉత్తేజశక్తిని, క్రొత్తగా నిర్మింపబడిన కర్మాగారాలు ఎంతవరకు పనిచేయగలిగెంది, ఎంతమంది కార్మికులు అవసరమయేది మొదలుగాగల విషయాలను ముందుగా పరిశీలిస్తారు. అప్పటికున్న ఉత్పత్తికంటే ఎక్కువ అవసరమని ప్రభుత్వమువారికి తోచినట్లయితే కావలసినంతవరకు ఏర్పాట్లు చేస్తారు.

1935 నాటి రైల్వేరోడ్డు కార్యుల నిర్మాణమే ఇందుకు ప్రబలనిదర్శనం.

1934 లో పరిశ్రమలకు, వ్యవసాయమునకు కావలసినన్ని రైలురోడ్లపై నడిచేకార్లు లేవు. ప్రభుత్వము ఇతర ప్రయత్నములతోపాటు రైలురోడ్లకార్లనుకూడా అభివృద్ధి చేయ తలపెట్టింది.

ఈ క్రిందిపట్టిక 1934 వరకు రైలురోడ్డు కార్ల అభివృద్ధిని వర్ణిస్తుంది.

1931 సం॥లో	14,832
1932	23,111
1933	23,614
1934	33,513

రైలురోడ్లకార్లను తయారుచేసే కర్మాగారాలు షుమారు సంవత్సరానికి 40,000 కార్లను తయారుచేస్తున్నాయి. సరఫరా సౌకర్యాలను అధికం చెయ్యటానికి ప్రభుత్వం కారుల ఉత్పత్తిని మూడురెట్లధికం చెయ్యాలని నిశ్చయించుకుంది. ఒక్కసంవత్సరంలో 1935 నాటికి 90,000 కార్లను తయారు చెయ్యాలనుకుంది.

ఇతరఫ్యాక్టరీలు ఈప్రయత్నంలో ఏకీభవించిన యీ దేశములోని పరిశ్రమలు, సంపద అంతా ప్రజలసొంతం అయిన ప్రభుత్వం చేతిలో నున్నకారణంచేత ఈకార్యక్రమం అనుకున్నదానికంటె ఎక్కువ ఫలితాన్ని సూచించిన సూచనలు, అంతకుతక్కువ ఉత్పత్తి జరగకూడదని మాత్రమే. ప్రభుత్వము వారువేసిన అంచనాకంటే ఎక్కువ ఉత్పత్తిని తయారుచేసి గౌరవాన్ని పొందటానికి ప్రతి పరిశ్రమలోని కార్మికులు పనిచేస్తారు. ప్రభుత్వ అంచనాకంటె ఎక్కువ ఉత్పత్తి చేసిన పారిశ్రామిక కేంద్రపు మేనేజర్లకు, కార్మికులకు ప్రభుత్వం పారితోషికాలిస్తుంది.

పరిశ్రమలోను, వ్యవసాయములోనూ, సరఫరా, విద్యావిషయములలోను, కళారంగంలోనూ, వ్యాపారము మొదలైన వివిధశాఖలలోను ముందంజవేసి అభివృద్ధికి తీసుకువచ్చిన నిపుణులు ప్రభుత్వ గౌరవాన్ని పొందుటయేగాక ప్రజలలో పలుకుబడిని హెచ్చుగా సంపాదిస్తారు.

ప్లాను శాస్త్రము.

సోవియట్ రష్యాలో ప్లానింగు సూత్రముయొక్క ముఖ్యోద్దేశము, జాతీయ ఆర్థిక స్థితిని బాగుచేయుట, ప్రజలలో విజ్ఞాన ప్రబోధముచేయుట, ప్రజల జీవితమును అభివృద్ధిపరచుటయే.

ప్లానులలో నిర్ణయించబడిన ప్రతివిషయము, ఆధునిక యంత్రసహాయముతోను, దేశములోని సహజసంపదతోను, వీలైనంత మానవుని తక్కువశక్తితోనూ, ఎక్కువ నేర్పరితనంతోను కూడి ఉంటుంది.

ఈ బ్రహ్మాండమైన నిర్మాణము దేశములోని శాస్త్రవేత్తల, సంస్థల సహాయము లేక జయప్రదముగా కొనసాగదు.

నిర్మాణ కార్యక్రమములో శాస్త్రవేత్తలు, ఎక్కువగా తోడవుతారు. సోవియట్ రష్యాలో కొన్ని సమయములో ఇతర శాస్త్రవేత్తలను కూడా సంప్రదించి కార్యక్రమాన్ని సాగిస్తారు.

ప్లానింగు కార్యక్రమములో ఎక్కువగా సన్నాహ సంపదనుగురించి ఆలోచిస్తారు. అంతేగాక ఏయే ప్రదేశాలలో ఎలాంటి పరిశ్రమలను ప్రవేశపెట్టాలో గూడా దీర్ఘంగా ఆలోచించినమీదనే నిర్ణయిస్తారు.

ప్లానింగు కార్యక్రమముయొక్క ఆచరణలో అనేక ప్రముఖ సమస్యలు బయలుదేరతాయి. ఏయే పరిశ్రమకు ఎంతెంత వచ్చునో నిర్ణయించవలసిందీ, సరకులధరలు, క్రొత్త నిర్మాణములు మొదలైనవి, అందులో కొన్ని.

ప్రపంచప్రశంసకు పాత్రులు

సోవియట్ రష్యా ప్రభుత్వ ప్లానింగు కమిటీలో పెద్దపెద్ద ఇంజనీర్లు, టెక్నీషియనులు, భూగర్భ శాస్త్రజ్ఞులు, డాక్టర్లు, ఆర్థిక వైజ్ఞానిక శాఖలలో ఆరితేరిన నిపుణులు సభ్యులుగా ఉంటారు. కమీషార్లు, వివిధ ప్లానింగుసంస్థలు వారికి పైగా ప్రసిద్ధ శాస్త్రవేత్తలను, శాస్త్ర పరిశోధనాకారులను ప్లానులను వేసే సమయములో సోవియట్ ప్రభుత్వం ఆహ్వానించి సలహా తీసుకుంటుంది. ఈ సమిష్టి నిర్ణయాలవల్ల అన్ని శాఖలలోను, శాస్త్రపరిశోధనము నుపయోగించి ఫలితములను పొంది ఆర్థికస్థితిని అభివృద్ధిచేయుటకు అవకాశము కలుగుచున్నది.

వందలకొలది శాస్త్రపరిశోధనాలయాలు సోవియట్ రష్యాలో స్థాపించబడినాయి. అట్టివానిలో అనేకం ప్రపంచ ప్రసిద్ధి గాంచినాయికూడాను. సోవియట్ గణిత శాస్త్రజ్ఞులు, వైద్య పరిశోధన శాఖవారు ప్రత్యేక ప్రపంచ ప్రశంశకు పాత్రులైనారు. శాస్త్ర పరిశోధనాలయాల నన్నింటిని ప్రభుత్వమే పోషిస్తోంది.

ప్లానుల పరిశీలన

ప్లానులను వేయటం నిర్మాణములోని మొదటి మెట్టు. కార్యరంగంలో ఆ ప్లానును నిర్విఘ్నంగా కొనసాగించటంకూడా ముఖ్యమైన విషయమే. ఈ బాధ్యత ఆప్లానుల ప్రకారం పనిచేయు వేలకొలది సాధారణ ప్రజలకు సరియైన పంథాను చూపి, పనిచేయించుటపై ఆధారపడియున్నది.

సకాలములో ప్లానులలోని అన్ని విషయాలు నెరవేరేనిమిత్తం ప్రభుత్వం ప్లానులను గురించి ప్రత్యేక శ్రద్ధ వహిస్తుంది. ఈ శ్రద్ధ కేవలం ప్రభుత్వమువారు వహించేదేగాక గ్రామీకులుకూడా శ్రమ తీసుకుంటారు. కార్యాచరణం ప్లానులు ఎలా జయము పొందుతున్నదీ, ప్రతిదినము పత్రికలలో ప్రకటింపబడుటవలన ప్రజానీకం పూర్తిగా ప్లానులను గురించిన భోగట్టా తెలుసుకోగలుగుతోంది.

ప్రభుత్వము ప్రత్యేకముగా గమనించి, వివిధ సంస్థలు చేయుచున్న పనిని పరిశీలించి అవసరమైనయెడల సహాయంచేస్తుంది.

ప్రభుత్వమువారిచ్చే ప్రోత్సాహము సలహాలు కేవలం ఆయా సంస్థలవారి కుపయోగపడుటయేగాక జాతీయ ఆర్థికస్థితికి ఎంతో సహాయపడుతోంది. కొన్ని సంవత్సరాల క్రింద బొగ్గుపరిశ్రమ కొంత వెనుకబడింది. ఆ సందర్భంలో సోవియట్ ప్రభుత్వము, కమ్యూనిస్టుపార్టీ కేంద్రసంఘముకలిసి, దేశములోని నిపుణులైన గని పనివారలను మాస్కో నగరంలో సమావేశపరిచారు. అప్పుడు అచట సమావేశమైన ప్రతినిధులు చేసిన ఉపన్యాసాలవల్ల బొగ్గుపరిశ్రమ ఎందుకు వెనుకబడి యున్నదీ విస్పష్టమయ్యింది. ఈ మహాసభవారు ప్రభుత్వమువారికి అందజేసిన భోగట్టా, సలహాలను అనుసరించి కూలిరేటును మార్చి, ఇంజనీర్లను, టెక్నీషియన్లను బొగ్గు తీసేప్రదేశములలో పనిచేయించింది ప్రభుత్వం. ఈ మార్పువల్ల ఒక్క సంవత్సరంలోనే బొగ్గు ఉత్పత్తి నూటికి 23 వంతులు పెరిగింది.

సలహాలు, సూచనలు, చేయుటయేగాక అవసరమైన యంత్రాలయాలకు ధనసహాయముకూడా చేస్తుంది.

ఆర్థిక నిర్మాణ కార్యక్రమానికి రోజువారీతనిఖీ బాగా ఉపయోగపడుతోంది.

అర్థికనిర్మాణముయొక్క లాభాలు:

సోవియట్ రష్యా, ఏ ఇతర దేశము అవలంబించని ఈ పద్ధతి ననుసరించి పోవుట వలననే నానాటికి అభివృద్ధి చెందుతోంది. 1913 నుండి 1938 వరకు సోవియట్ రష్యాలోని పారిశ్రమికాభివృద్ధితో ఏ ఇతర పెట్టుబడిదారీ దేశంకూడా సరితూగలేదు. గోధుమ ఉత్పత్తి ప్రపంచంలో 1913 నుండి నూటికి 26 వంతులు మాత్రమే పెరిగింది. సోవియట్ రష్యాలో నూటికి 114 వంతున పెరిగింది. పత్తిపంట ప్రపంచంలో నూటికి 30 వంతున మాత్రమే పెరిగింది. కాని సోవియట్ రష్యాలో నూటికి 242 వంతులు పెరిగింది. బీటు పంచదార ఉత్పత్తి ప్రపంచంలో నూటికి 26 వంతులే పెరిగితే, సోవియట్ రష్యాలో బీటు పంచదార ఉత్పత్తి రెట్టింపయ్యింది.

ఆర్థిక నిర్మాణముయొక్క ఫలితాలు ప్రజల వైజ్ఞానికస్థితిలోకూడా కనబడినాయి.

పరిశ్రమలలోను, వ్యవసాయశాఖలోను, సరఫరా, విద్యావిషయములలోను ప్రతి సంవత్సరం వందలకొలది మంది తయారై వివిధరంగాలలో పనిచేస్తున్నారు. 1933లో 22,000,0 మంది పారిశ్రామికులు, సోవియట్ రష్యాలోనున్నారు. 1938 నూటికి ఈసంఖ్య 28,000,000 అయ్యింది. ఆసమయంలోనే జాతీయజీతములకు (Payroll) 34,953,000,000 రుబుల్సునుండి 96,245,000 కు పెరిగింది.

సామాన్యగ్రామికుని సరాసరి రాబడి 1933 లో 1,513 రుబుల్సు ఉండేది. అది 1938 నాటికి 3,447 రుబుల్సుకు పెరిగింది. జాతీయసంపద అభివృద్ధి చెందిన దనటానికి నిదర్శనం, ప్రభుత్వరాబడియే. జాతీయ ఆదాయం 1933 లో 48,500,000,000 రూబుల్సు ఉండేది. 1938 నాటికల్లా 105,000,000,000 అయ్యింది.

దోపిడీవిధానం లేనందువల్ల

మానవచరిత్రలో మొట్టమొదటి సామ్యవాద సమాజమైన సోవియట్ రష్యాలో, ప్రతివిషయము ఒక పద్ధతి ననుసరించి జరుగుటవలన సోవియట్ రష్యన్ ప్రజల సంపద, విజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందినాయి. ఈపైన ఉదాహరించిన లెఖలే అందుకు నిదర్శనం.

ఆర్థిక నిర్మాణానికి ఎలాంటి పరిస్థితులు అవసరం?

ఉత్పత్తి సాధనాలు (ఫ్యాక్టరీలు మొదలైనవి) వ్యక్తుల అధీనములోనుండి తొలగింపబడి సంఘపరం చేయబడినాయి సోవియట్ రష్యాలో. ఉత్పత్తి సాధనాలు ప్రజలందరిసొత్తు కాబట్టి ఒకరి లాభాలను అభివృద్ధి చేయుటానికి తాను పనిచేయలేదనీ, ప్రజలందరికొరకు, తనకొరకు పాటుపడుతున్నానని ప్రతికార్మికుడు తలచి ఉత్సాహంతో పనిచేస్తాడు.

నానాటికి అభివృద్ధిచెందే శ్రామికుని ఆర్థికస్థితి జాతీయాభ్యుదయానికి ఎక్కువగా ఉపయోగపడుతుంది. ఉత్పత్తి నానాటికి అభివృద్ధిచెందుతోంది సోవియట్ రష్యాలో!

వ్యక్తుల అధీనములోనుండి ఉ

తెలుగు స్త్రీల చరిత్ర

శ్రీ రుక్మిణీనాథ్

ఉద్యోగం లేక పోయింది. మళ్లీ ఖాళీగా తయారయ్యాను. హోటల్లో తింటాం. గదిలో కెళ్లి 'సీతాపతీ, చాపే గతీ!' అని వాలడం. ఎవ్వరితోనూ మాట్లాడకుండా నిద్రలో రోజులు గడిచిపోతేవి. పోనీ చదువుకుందామన్నా, తేలిగ్గా నాబోటి వాడికి తెలిసే పుస్తకాలు లేవు.

సాయంత్రం సినిమాలు మరిగాను. ఎర్మిలైను నా ఆఫీసూన స్టారు. విజిల్ గంటు లేస్తుంటే- జానీబాబునూ, ప్రభాశంకరునూ దంచేస్తుంటే- రిచర్డ్ టాల్మాడ్జీ, ఎడ్గర్ ఫైర్ బాంక్సు కుప్పిగంతులేస్తుంటే నాబొట్లు గరిపాడిచేవి. లోహినూర్, మదన్, శారదా, ఇంపీరియల్ ఫిలింసుకు నేను తరచు పోతేవాణ్ణి. యూనివర్సల్ ఫిలింస్ వారి శాంప్సన్ సర్కస్ ఇప్పటికీ నాకు గుర్తుంది.

పగలంతా సుడ్లగూబలాగా సుబ్బిలంగా గదిలో గడపడం, సాయింత్రం కాఫీ తాగి పర్రలు షికారు కొట్టిరావడంతో నాలో మార్పు వొచ్చింది. జనంకోసం మోహం వాచిపోయాను. ఖర్చం చాలక ఎప్పుడన్నా కోరెత్తి మాట్లాడబోతే, మాట కొలుస్తూ తిరుగుతున్నట్లు వొచ్చేది. ఎక్కిరించినట్లు తిప్పి, సాఫీగా మాట్లాడలేక పోతేవాను. చాలామంది నా చాటున నన్ను 'క్రాక్' అనీ ఫూలు అనీ అనేవాళ్లు. కొత్తలో ఉగ్రోమపడ్డాను గాని; తరువాత్తే రువాత 'దొంగ దొంగను పట్టాడు లే' అని సరిపెట్టుకున్నాను.

నే నెప్పుడూ బాంకీలో డబ్బు పెయ్యనేగు. మనకు ఎంతవుందో నలుగురికీ తెలిసిపోతుంది వొకటి. పైగా ఫిక్సెడ్ డిపాజిట్లూ, కరెంట్ అకౌంట్లూ, సేవింగ్స్ ఎకౌంట్లూ చెక్కులూ, చెలానాలూ యీతికమకలు పడలేకపోయాను. బాంకులు యిచ్చే పట్టీ చూద్దామూ అంటే అది పథ్యం మెసుకులే. పట్టీ కిచ్చుకుందామా అని అనిపించినా నేను ఏమీ తోణక లేదు. మోసుబరి రైతులూ మనదగ్గిరికి ముష్టికిరారు. శేలం కండువా వేసుకుని కాఫీహోటల్లో ఘుమఘుమలాడే పెద్దలా, యింటో పరిస్థితులు: ఇరుకు. ఎవరన్నా సావుకారుణ్ణి కెడ్దామా, వాళ్ల కాళ్లు యిహపిసకడం ప్రారంభించాలి మాస్తున్నాంగా. అందుకోసం అని నేను తేలిగ్గా వుండే పద్ధతిని బట్టల పెట్టె అట్టడుగున కోట్లు దాచేవాణ్ణి. యిదే హాయిగా వుంది.

బట్టలపెట్టె అట్టడుగున నేను కోట్లుదాచేవాణ్ణి. చాలామందికి విరోగంవుంది. కోట్లు చెలామణీ ఐతే- రూపాయలుపోతున్నయ్యే అని ఏడుస్తారు. రూపాయలే చెలామణీలో వుంటే—అయ్యో మొయ్యాలే, కోట్లయితే తేలిగ్గా వుంటుందేమని వాపోతారు చిత్రం.

వోరోజు పెట్టె తెరిచి చూచాను. పదహారు పెద్దనోట్లూ, ఎనిమిది చిన్నకోట్లూవున్నై. రెండు చిన్నకోట్లు తీసుకుని పాతరామన్న పేట బయలుదేరాను. కొనేని సిగరెట్లు తీసుకున్నాను. దోరగా వెన్నెలకాస్తోంది. పంగుల్లో మలుపు తిరిగేప్పటికి ఓముసలిబోగంది కనబడింది.

"కావాలా?"

"అంటే—"

"అదే—"

నసుగుతూ అంది. తల ఊపాను. చింతామణీ వాటకంలో సుబ్బిశెట్టి బోగంకొంపకు పోవడం ఎరుగుదుంగానీ-మనకు ప్రత్యేకంగా తెలియదు. సుందెలు కొట్టుకుంటూనే వున్నై. మనస్సు కవస్సులో లేదు. రెండు పదిరూపాయల నోట్లూ జేబులో జేవున్నై. సరాసరి తలవొంచుకుని ఆనుసిలియూడను వెంటాడాను. అది తీసుకెళ్లి బోగదిలో విశిలించి. రెవికలేని బాడీ తొడుక్కున్న పోపిల్ల నూ కుసులో అన్నంతింటోంది. దబదబా మూత్తుడుచుకుని, తాంబూలంనములుతూ వొచ్చింది. ఈలోగా గదిగదంతా కలయు మాచాను. తెల్లగా సున్నంకొట్టిన గదిలో మరీ తెల్లటి రుప్పటివుంది. గదేమీ ఘుమాఘుమాలాడంలేదు. భగభగాలాడడం లేదు. మన గదులకంటె కొస్తనయం.

యీలోగా ముసిల్ది నాసంగతీ సందర్భం భోగట్టాచేసింది. నాగొంతిక భయపట్టం, ఎండిపోయి మాటరావడం కనిపట్టి కొత్త పిట్టలే అని నవ్వుకుని వుండాలి. కూతురుగూడా కెప్పివుండాలి.

"రాత్రి పడక చేస్తారా? కాళ్లేపా?" అంది.

"కాస్సేపైతే—"

"పదిరూపాయలు"

"రాత్రిపడకచేస్తే—"

"వీలు కాదు"

"అయితే నే వల్తాను"

లోపలికి వెళ్లివొచ్చింది. "యిరవైరూపాయలు" అంది. ఇదేం కూరలుకొనుగదా అని నేను తేరకూడలేదు.

ఆపిల్ల వొస్తూనే వొయ్యారంగావచ్చి పక్కన కూచుంది. చాలా బెళ్లగానే భయపడుతూనే వొంటిమీద చెయ్యినేశాను. ఇరవైరూపాయలూ హారతి కర్పూరం వెలిగించాను. దేవీ ప్రసన్నం అయింది.

ఇక్కడ వోముక్క చెప్పాలి ప్రపంచంలో పగలూ రాత్రీ ఎప్పుడూ వుంటవి. అన్నీ స్పష్టంగా కనబడ్డానికే సూర్యుడు ఉదయిస్తాడు. కానీ, మనుషులు దేవుడికి ఎదురు తిరిగారు. పగలు కోట్లూ అవీకొడుక్కుని వెల్లడికారు, ఆ సలు మనిషి రాత్రెళ్లు తెలియాలిసింది పగలు ఏవేవైతే తిట్టారో—రాత్రెళ్లు అవే చేస్తారు గొప్పవాళ్లు. నాకీఅలవాటు అరూకత ఎంతమంచో గొప్పవాళ్లు, పెద్దమనుషులు నాకు తెలిసివొచ్చారు.

వొచ్చి కార్యంచేసుకోవలసిందని మా అత్తారు కథురుచేశారు. జీవితంలో చెన్నయ్యా మరుస్తాంగానీ - కార్యంనాటి సంగతులు ఏవీ మరవలేము. నాభార్య పచ్చగా పట్టుతాపితాలాంటిమనిషి కనుక—ఏ రంగు చీరలు కొనాలా, చీర రంగుకూ, రవికల రంగుకూ ఏమన్నా తేడా వుండాలా అక్కర్లేదా అని వోగంట మథనపడ్డాను. పోనీ-యింకో నెల్లాళ్లు ముహూర్తం ఆపించి కాస్త వొళ్లు బాగుచేయించుకునే పోదామా అనీ అనుకున్నాను. పరాన్ పేటపోయి అనబల్‌రావు నడిగితే - ముక్క దొబ్బుపెట్టాను. డాక్టర్లు చెప్పినట్లల్లా వింటే బతికివస్తే! అనుకున్నాను. ఆ ముహూర్తం కోర్కెలాగే కాట్టుకెళ్లి బట్టలు కొన్నాను. వంద రూపాయిలు బట్టలకే అయినై. అత్తగారూ తిలనూనూ కొనుక్కుని, క్రాపు చేయించుకుని అత్తారూరు చేరాను. ఖర్చులు తగ్గిద్దామని చుట్టాలశత్రువులెన్నర్నీ పిలవలేదు.

కానానేపు అయార్, తెలంటి పోసుకున్న కుంకుడుకాయవాసనా కొత్తచీర మెరమెరా గంధంవాసనాతో నా భార్య నన్ను పలకరించింది. నేను నిక్కదన్నుకు సమన్నాను. ఇంటిదీపం అని ముద్దెట్టుకుంటే యూతి మీపాలు తెగ కాలినాయన్నట్లు మనం లొంగితే-అడిగారూ, మన నడినెత్తినే భరతనాట్యం.

కాస్సేపయాక-ఏమండీ! అంది.

ఇన్నాళ్లకు చేసుకున్నదంటూ వొచ్చి పిల్లుస్తూండడం వింటూంటే కొపరించుకుందామనిపించింది. కొపరించుకుని పలికాను. సిగరెట్టుతీసి అంటించాను. పొగ ఆ అమ్మాయి మొహంమీద ఊదాను. పాపం ఉడ్డుపడుదుకుంది.

"ఏమండీ!"

'ఆ'

"చెంపస్వరాలు చెయించరూ!"

ఇంకా ఇల్లలకలేదు. అప్పుడేనగల పంగగా? అలాగేలే అని సర్దాను. నాభార్య నాకంటే తెలివికలదని నాకు అప్పుడే తెలిసింది. నేనైతే అమితుమీ తేలేదాకా పోట్లాడుదును. నెమ్మదిగా పేరు అడిగి తెలుసుకున్నాను. సీతారావుమ్మ.

"సీతా సీతా?"

'ఊఁ'

"నీకో కొత్తపేరు పెట్టనా?"

"ఎందుకూ?"

"వద్దా"

"పోనీండి పెట్టండీ"

ఏంపేరు పెట్టనా అని ఆలోచించాను ముందే అనుకున్న ఊహాగానుక, సరాసరి చెప్పేద్దునా? ఏంపేరు పెట్టడానికి ఛట్టున తెలవలేదు.

"ఎర్మిలైన్!"

"అంటే—"

నాకుమాత్రం తెలుసునా ఏమన్నానా, సినీమాల్లో విన్న పేరుగానే-పోనీ-'సీతా ఎర్మిలైన్' అంటాలే.

ఎవరూ లేనప్పుడు మీ యిష్టం వొచ్చినట్లు పిలుచుకోండనీ, ఎవరన్నా ఉన్నప్పుడు అల్లా అవద్దనీ సీతా ఎర్మిలైన్ చేతిలో చేయి వేయించుకుంది. సానికీ సంసారికీ తేడాలు ఇలాంటిబోట్లనే దొరుకుతై.

హఠాత్తుగా ఎవరో మాస్తున్నారన్న అనుమానం వేసింది. ఛరాల్న ముంచుమీంచి ఉరికాను. లాంతరు బాగా తగ్గించి, ఫలహారాల బల్లకింద పెట్టాను. గదిగదంతా 'జిం'గా వుంది. నా భార్యకాపరాని కొచ్చింది. తట్టాబుట్టా సంసారానికి అమర్చాను. ఉప్పుతో తొమ్మిదీ కొనుక్కోవలసిందేగదా. పొలం ఎందుకమ్మానా అయ్యో, కరణం మామయ్య వొద్దంటుంన్నా వినక్పోతిని అని నేను మహా అనుకున్నాను. మళ్లీ పొలంకొంటం పడుతుందో, ఏడనో—

పగలుచూస్తే 'సీతాఎర్మిలైన్' ఏం బావుందనీ—నాబోటి క్రోఁతికా యీ దివ్య సుందర విగ్రహం! ప్రపంచంలో ఎక్కడ చూసినా ఇంతే. తగిన అన్నానికి తగిన కూర దొరకదు!

ఊళ్లో ముచ్చట్లు

భగవంతు డంటే భయం సులభంగా ఏర్పడుతుంది. కాని భగవంతు డంటే భక్తి అంతే సులభంగా ఏర్పడదు. బడిపంతులుగారియెడల పిల్లలకు ఎక్కువగా భయం ఉంటుంది. ఆభయంవల్లనే ఏదో కొంత పిరికి చదువుసాగుతూఉంటుంది. బడిపంతులనేవాడు లేకపోతే బానుడుని ధ్యానంచేసే పిల్లలు కూడా ఉన్నారు. బడిపంతులుగారంటే కేవలం మన అజ్ఞానం యావత్తూ తొలగించి సదసద్వివేకచతురత కలిగించి "అసతోమా సద్గమయ, తమసోమా జ్యోతిర్గమయ, మృత్యోర్మామృతం గమయ" అన్నట్టుగా మనకు జ్ఞానసేత్రం ప్రసాదించి, చీకట్లోనుంచి వెలుగులోకి, మృత్యువునుంచి అమృతత్వంలోకి, అసత్తులోనుంచి సత్తులోనికి నడిపించే మహానుభావుడనిన్నీ, అటువంటి గురుపాదములను సేవించడం వల్లనే మనము ఈజన్మ తరించగలమనిన్నీ సర్తరింగి "ఆచార్యదేవోభవ" అనే భక్తిభావముతో శిష్యులు ఉండాలి. కాని అటువంటి భక్తిభావం చాలామంది బడిపిల్లలకు ఉండదు. బడిపంతులంటే ఒకవిధమైన పోలీసుఆఫీసరనిన్నీ, మేజస్ట్రేటు అధికారంగల దండనాధికారిఅనిన్నీ, అటువంటి అధికార్లనుగ్రహం మనమీద ఉన్నా లేకపోయినా, వారి ఆగ్రహంమాత్రం మనమీద ప్రసరించకుండా ఉంటే అంతే చాలు నని, "గంగానమ్మ"కు మొక్కుకొన్నట్లుగా బడిపిల్లలు ప్రవర్తిస్తూ ఉంటారు.

ఊళ్లో అంటువ్యాధులుగాని, ఘోరవ్యాధులుగాని రాకుండా చెయ్యవలసినదనిన్నీ, ఊళ్లో ఉన్నజనాన్ని చంపవద్దనిన్నీ గంగానమ్మకు మొక్కుకుంటారు. "విఘ్నాలు కలగచెయ్యకురా బాబూ!" అని విఘ్నేశ్వరుణ్ణి ప్రార్థిస్తాం. "అంతకన్నా మీరు మాకు చేయవలసిన సహాయం మేమీ లేదు" అని నమస్కారాలు, పూజాపుష్పనమస్కారాలు చేస్తాం. "నంబీ! నంబీ! నీవు నాకు ఎదురుగా రాకుండా ఉంటే అంతే చాలు" నన్నట్లుగా, ఆదేవుళ్లవల్లకూడా మనకు కోరికే నంబిపకోయమే. "ఏడుకొండల వెంకటరమణా! యీ ఆపద గట్టెక్కించరా, ఏడు నుట్టలైనా ఎక్కి నీమొక్కు చెల్లించుకుంటాము" అని తిరుపతివేంకటేశ్వరునికూడా బతిమాలుకుంటాము. ఈ ఆపదలన్నీ కల్పించేది ఎవడు? ఆవెంకటేశ్వరుడే! ఆసంగతి బాగా గ్రహించండి. కనుక యీ ఆపదలన్నీ వాడే తొలగించాలి. అనుకొన్నప్రకారం మొక్కుచెల్లించకపోతే, దయదలచకుండా దండిస్తాడు. అదికూడా మన క్రమశిక్షణకోసమే. ఈ విధంగా భగవంతుడు మొదలుకొని, బడిపంతులువరకూ ఒక్కటే భయమూర్ధంలో బాల్యం మొదలుకొని వార్ధక్యం వరకూ మనుష్యుల చిత్తవృత్తులకు కళ్లెం పట్టినట్లుగా ఉంది.

అదంతా ఎందుకు? వ్యాధి బాధ లంటే భయం అందరికీ ఉందిగాని, ఆరోగ్యం అంటే భక్తిశ్రద్ధలు అందరికీ ఉండవు. కొంతమంది బుద్ధిమంతులు చాలా శుచిగా ఉండాలనిన్నీ ఉన్న ఆరోగ్యాన్ని చెడకుండా కాపాడుకోవాలనిన్నీ పాటుపడతారు. తమ దేహబలమును, బుద్ధిబలమును, తేజస్సును, ఓజస్సును, వర్చస్సును నియమనిమ్మలవల్ల వృద్ధిచేసికోవలెననిన్నీ చాలా శ్రద్ధగహంచే నియమనిష్ఠాగరిష్ఠులు ఉన్నారు. మా వింతలూరులో సుదర్శనంగారు చాలా నిష్ఠగా ఉండే మనిషి. అందులో ఆవగింజంతైనా అనుమానం లేదు. కాని, ఆయనకు కూడా వ్యాధి అంటే అమితభయం. తమ యింట్లో తాను భోంచేసినా తూచినట్లుగా భోంచేస్తాడు. వేపపువ్వు, కొంతిపాడి, పాతచింతకాయపచ్చడితో ఆవుమజ్జిగతో జాగ్రత్తగా పథ్యంగా భోంచేస్తాడు. తెల్లవారి నిద్రలేవగానే వాడి ఎట్లా ఉందో ఒకసారి చూచుకుంటాడు. వాడిపరీక్ష చేస్తున్న కొలదీ ఏవో అనుమానాలు ఆయనకు కలుగుతూనేఉంటాయి. ఎవరింటికి భోజనానికి పిలిచినా, "నేటికి నన్ను క్షమించండి. ఒంట్లో బాగా లేదు. ఏదో నియమంగా పథ్యంగా ఇంట్లో భోంచేయవలసినవాడినే గాని, విందుభోజనానికి రాగలవాడనుకాను. ఆశీర్వచనానికి, తాంబూలానికిమాత్రం వస్తాను. భోజనంవిషయంలో నన్ను నిర్బంధించకండి" అని బతిమాలుకుంటాడు.

ఆటువంటి కట్టుదిట్టమైన మనిషి. కాని, మొన్న నీమధ్య ఆయన చెల్లెలు కుమార్తె వివాహం అయినయింట్లోనే జరుగవలసి వచ్చింది. శుభకార్యం అన్నతర్వాత సుదర్శనంగారి నియమాలు పాసుతాయా? తాను గడియారంలాపన తిరుగుతా నంటే, పెళ్లి నడకలు నడిచే పెళ్లివారితో, తగాదాలు రాకమానవు. ఆయన "భుక్తికిన్ వేళ యత్రిక మించె"నని గొంతెత్తి అంటే చాలు, మూతి బిగించుకునే వియ్యపురాలు, సమ్మెచేసే పెళ్లివారు, నాన్‌కోఆపరేషనుచేసే పెళ్లికొడుకు కాఫీహోటల్లో భాగాతిని నిరశన దీక్ష సాగించే బంధువులు, ముక్కుమూతిమూడా బిగించుకొని పారోపవేశం చేస్తామనే ఆడపడుచులు తయారుగా ఉంటారు. అందుకని, ఉభయపక్షములవారికీ పరస్పరవిద్వేషమును ప్రకోపింపజేసే మాటలు అనకుండా, అటువంటి చర్యలకు పూనుకొనకుండా, అట్టిమాటలు పలికేవారికిగాని అట్టిచర్యలు చేసేవారికిగాని తాను తోడ్పడకుండా, అటువంటి సేరములకు తాను బాధ్యుడు కాకుండా జాగ్రత్తగా వ్యవహరించవలసివచ్చింది. లేకపోతే కఠినశిక్ష అనుభవించేవాడే. లేకపోయినా కఠినశిక్ష అనుభవించాడు. తనభోజనానికి వేళ తప్పినా పెళ్లివారు వచ్చేవరకు ఆగి, యీ "పెళ్లివారు నాప్రాణాలు తీస్తున్నారురా" అని మనస్సులో ద్వేషిస్తూ, పైకి దీవిస్తూ "ఏమండోయి! మీకు చెయ్యేట్లు ఆయుస్సు! మీమాటే అనుకుంటున్నాం ఇప్పుడు. ఆడబోయిన తీర్థం ఎదురైనట్లయింది. మీవిడిదికి రావాలనుకుంటే మీరే సర్దిగా సమయానికి వచ్చారు. నాకేమీ ఫరవాలేదుగాని, మీకేమైనా భోజనానికి పొద్దుపోయిందేమో అనుకుంటున్నా" అని నాలుగుమాటలలో తన స్వాగతోపన్యాసం ముగించి, "స్వాగతం! సుస్వాగతం, ఇదమిదమాసనం సుఖాసనం" అని నలుగురికీ పీటలుసర్ది కూర్చోపెట్టి, మధ్యాహ్నం దాటినతర్వాత, ఆయన ఆపెళ్లి అయిన రోజులూ భోంచేసేవరికీ, ఆయనకు పితృదేవతలందరూ దిగివచ్చినట్లయింది. తలప్రాణం తోకకు వచ్చింది. జారీలతో నెయ్యివడ్డిస్తే, భరించలేక పోయినాడు. నలభీమపాకంలో చేసిన ఆ పిండివంటలను ఆడవులలోనూ, మన్యాలలోనూ నిత్యం ట్రాన్సుఫరవుకూ ఫారెస్టు రేంజరులాగు తిరిగిన ఆ నలమహారాజు తినవలసిందే. బకాసురుణ్ణి చంపబుట్టిన ఆభీమసేనుడు తినవలసిందే కాని, సుదర్శనంగారికి ఆపిండివంటలన్నీ, అగ్ని పిండములవలెనూ, ఫిరంగిగుండువలెనూ, పనిచేశాయి.

పెళ్లి అయినమరునాడు ఒళ్లు తెలియకుండా జ్వరంవచ్చి సుదర్శనంగారు స్పృహలేకుండా పడిపోయినాడు. ఆయన ఎంత భయపడ్డాడో అంతపనీ జరిగింది. ఆరోగ్యవిధానం అంటే ఆయనకు ఎంతశ్రద్ధ, ఎంతభక్తి ఉన్నదో, వ్యాధి అంటే అంత పిరికితనం, అంతభయం ఆయనకు ఉంది. నిజమైనభక్తి ఉన్నవాడికి భయమెందుకు ఉండాలి? భగవంతుణ్ణి సదా నమ్ముకొని భక్తిప్రపత్తులతో భజనచేసేవాడికి చచ్చిపోతానేమో అనే భయం ఎందుకు ఉండాలి? యమ డంటే భయం నియమంగలవారి కెందు కుండాలి? "భజనపరులకేల కలుగు దండపాణిభయము మనసా!" అన్నాడు త్యాగరాజు. పిండివంటలుతింటే జబ్బుచేస్తుందేమో అనేభయం ఆటువంటి భక్తుల కెన్నడూ ఉండదనే నా నమ్మకం.

భావసంచారి

కొత్తప్రచురణలు

చమురు గింజలు—

ఇతర చమురు దినుసులు:

[కర్త శ్రీ గోటేటి జోగిరాజు గారు ప్రతులకు "మేనేజరు, గ్రామసేవా ముద్రాలయము" కొండెవరంపోస్టు (వయా) పిఠాపురము, తూర్పు గోదావరి జిల్లాకు రాయాలి వెల రు. 1-12-0.]

ఆహారమును కాపాడుకొనుటకై శరీరశాస్త్రమునకు సంధించిన విజ్ఞానాంశములనే కాదు, ఆహారవస్తువులను గురించిన బహుళ విషయములను మానవులు గ్రహింపవలెను. దైనిక జీవితమునకు అక్కరైన ఈ పరిజ్ఞానమును పడసినవారి సంఖ్య విద్యావిధులలోనే అత్యల్పముగానున్నది. ప్రస్తుత గ్రంథకర్తగారు కృషికజనసముద్ధరణముకొరకును, ప్రజల యారోగ్యమును పెంపొందించుటకును కంకణము గట్టుకొనిన పరార్థజీవులని ఆంధ్ర జగతి యెరుగును. ఉదారాశయసిద్ధికై వారు తమ సర్వస్వమును త్యజించిరి. అంతియకాదు; వ్యవసాయమునుగురించియు, పదార్థములనుగురించియు పరిజ్ఞానము ఎల్లరకును గలిగించుటకై వీరు గ్రంథములను రచించుచున్నారు. వీరి పరిశోధనము ప్రశంసనీయమైనది. తాము నిర్వచించు నియమములను ఆత్మజీవితమున వీరు అనుష్ఠించుచుండుటచే వీరి ప్రబోధ-మహత్త్వమును పలువురు హృదయంగమ మొనరించుకొనుచున్నారు. ప్రస్తుత గ్రంథమున చమురుగింజలను గురించిన విపులో దంతేమును శ్రీజోగిరాజు పంతులుగారు తెలిపిరి. మనుష్యదేహమునకు కావలసిన ముఖ్యద్రవ్యములు మూడు. చమురుగింజ లందుండుటచే, ఈ గింజల వృత్తాంతమును ఎల్లరును గ్రహింపవలెను. కిరసనాయిల్ పెట్రోలు మున్నగు ఖనిజ ద్రవ్యములుకూడ చమురనిపించుకొనుచున్నవి, ప్రస్తుత గ్రంథమున కర్తగారు కట్టి ఖనిజ తైలములను గురించిగాని, జంతుసంబంధములగు చమురులనుగురించిగాని తెలుపక ఉద్భిజ్జతైలములను గురించి మాత్రమే బహుళాంశభరితమైన వృత్తాంతమును తెలిపిరి. నూవు, వేరుసెనగ, కొబ్బెర, ఆవ, ఆముసె, వలిసె, కుసుంబా, ఆముదపు గింజల చరిత్రను, వ్యాపకమును, గింజల లక్షణములను, రకభేదములను, ముఖ్యజాతులను, చమురితీయు విధానములను తమ యుదంతమందు గ్రంథకర్తగారు పరిశీలించిరి.

గ్రామ పునరుద్ధరణమును జీవితపరమావధి గావించుకొనినవారు గ్రంథాంశములను పఠించి పల్లెప్రజలకు వానిని బోధింపవలెను. స్కూలుతరగతులందుసూడ ఇట్టి గ్రంథములకు ప్రవేశము లభించుచో, విద్యార్థులు చక్కని పరిజ్ఞానము నందగలరు.

గ్రంథము మిసుల సులభమైన శైలిలో వ్రాయబడుటచే ఇందలి యాశయము చెల్లదమైన సుబోధకము లనును.

జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తి.

మీ టెంపరేచరు

మీ టెంపరేచరు 102 కు ఎక్కువయిన ముంగుబాధ పడునది మీ కేశములు. మీకు చిన్నమ్మగా రయినను యిన్ఫ్లూయంజా, టైఫాయిడ్, అయినను లేక న్యూమోనియా జాడ్యమయినను మలేరియాజ్వరమయినను, పెద్ద జ్వరమునకు తరువాత శిరోజములు అమితముగా నూడిపోవును. జ్వర మెంత కొద్దిదైనను జుట్టురాలుట సత్యము. దానిని నివారించు ప్రయత్నము చేయకపోయినచో అటులనే రాలుచుండును.

అట్టి ఆపదల నాహ్వానింపకుడు. ఇప్పుడే కేశవర్ధినితో మీ తలవెంట్రుకలను రక్షించుకొనుడు. జాడ్యము మీ కుదురులను ఎంత చిన్నవిగా చేసెను సరిచేసి. కేశవర్ధిని మీకేశములను పొడవుగానూ, సమృద్ధిగానూ చేయును.

కేశవర్ధిని

యిప్పు డెందు కుపయోగించ కూడదు ?

కేశవర్ధిని	అణాలు	0-12 0
కేశవర్ధిని షాంపూ	,,	0-12-0
కేశవర్ధిని క్రీం	రూ.	1- 0-0

ప్యాకింగు పోస్టేజి అధికము.

వర్తకులందరికిద్దను దొరుకును లేక

సౌత్ యిండియా కెమికల్స్,

158, తిరువెంకటస్వామి రోడ్డు,

ఆర్. యస్. పురము — కోయంబత్తూరు.

వామన్ గోపాల్ గారి

అయోడైజ్డ

పరసపరిల్లా

రక్తమునుపరిశుభ్రపరచు

దివ్యౌషధము

Dr. Gowtamarao Kesheo & Son., Thakurdwar BOMBAY 2.

స్త్రీల ఆరోగ్యము, ఆనందమునకు

మెహతా కంపెనీవారి

సుందరి ఎలిగ్‌జిర్

SUNDARI ELIXIR.

ఋతుదోషములకు దివ్యౌషధము. శ్రేష్ఠమైన ఆయుర్వేద, అలోపతిమందు దినుసులతో తయారుచేయబడినది. సుప్రసిద్ధ వైద్యులచే వాడబడుచున్నది.

ఇబుల్లు లండనిపద్ద దొరుకును

K. S. Mehta & Co, Madras.

హైదరాబాదు ఏజంట్లు:

పెంగలు మెడికలుస్టోర్సు, సికింద్రాబాదు

ఉచితము

నెలకు రూ. 775/-లు గణించుకోండి

నెలకు రూ. 775/-లు గణించుకోవాలని కుతూహలం వుంటే, మా రియల్ ఫ్రెంచిగోల్డు ఏజన్సీని సంపాదించుకొనండి. 6 తులాల ఫ్రెంచిగోల్డు ఒకజత ఫాన్సీగా జుల్లు, ఒకజత చెవిపోసులు, కొత్తమోస్తరు ఉంగరాలు చెందు శాంపిలుగా పంపబడును. ఉచితం:—ఆదరణలు, ఏజన్సీపరతులు గల క్యాటలాగు ఉచితం. నేడే వ్రాయుకొండి. A(2-85)

THE ALLIED TRADERS,

(A. P.) P. B. 251, Lahore.

పెట్రోలియం సరకులు

వాడే వారందరకును

విజ్ఞప్తి

ప్రస్తుత యుద్ధంలో శీఘ్రముగా తిరుగు చెబ్బకొట్టే పద్ధతు లరంభమయింది. దీనితో బాటు పెట్రోలియం సరకులను ముఖ్యముగా కావలసిన పొరావసరములకు సరఫరా చేయుటతో బాటు యుద్ధ శాఖలకు ఒక రోజును మించి మరొక రోజుకు యెడ్డువగా కావలసి వచ్చు సరకుల సరఫరా సమస్యటాకా యేర్పడినది.

చమురులు పోయడానికి తగిన 'ఉరవడి' లంటే,—టిన్నులు, కాన్సు, డ్రమ్ములు, బారెల్సు—ఇవి లేకుండా చమురు సంపకము దుర్లభము. వీటిని తయారు చేయడానికి ముఖ్యముగా అవసరమైనది చక్కు. ఐతే నేడు చక్కు—నొకలు, టాంకులు, పిరంగులు మొదలైన యుద్ధావసర సామగ్రి తయారు చేయడానికి ప్రధానముగా కావలసివున్నది. ఇందులో మీ సహకారము చాల అవసరము.

పెట్రోలు దబ్బాలు మున్నగువాటి పన్నింటిని తుప్పుపట్టకుండా దెబ్బ తగలకుండా అపరిశుభ్రముకాకుండా ఉండేలాగున వద్రముచేయవలెనని—పెట్రోలియం సరకులు వాడే వారందరని బర్మా-షెల్ ముఖ్యంగా కోరుచున్నది.

కాళీలను అతిశీఘ్రముగా వాపసుచేయండి

ASGK 61TC

బర్మా - షెల్ ప్రకటన

టోష్ "టీ" రుచి

నాలుకకే తెలియును.

A.TOSH & SONS: CALCUTTA

ప్రకటన

సూపేలెంటు ఔషధములు-సమస్త శాస్త్రీయ ఔషధములు, చరక సంహిత మగయిరా గ్రంథములు మానద్దకు - మా ఏజంట్లు అందరివద్దను కూడా దొరుకును. కేట్లాగు ఉచితము. అడ్రసు:—

డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి అండ్ సన్సు,

రాజమండ్రి (M. S. M. Ry.)

తూర్పు గోదావరిజిల్లా.

మదనమంజరి

దాతృత్వ, మలదర్శకం, స్వప్నస్ఖలితము, పిటికి ఉత్కృష్టమైన గుణమును యిచ్చును. వీర్యమును అధికపరచి, దేహమునకు ఉత్సాహము కలిగించును. డబ్బీ రు. 1/-

మదనమంజరి ఫార్మసీ, 184 వైనాలబజారు, మద్రాసు.

సంతి ఏజంట్లు:—డి. ఆర్. రాజుకిట్టి.

సుంబర్లు ఏజంట్లు:—లక్ష్మీ మెడికల్ స్టోర్సు.

సంబూరు:—ఇండియన్ మెడికల్ స్టోర్సు, మెయిన్ రోడ్డు.

కైలూరు ఏజంట్లు:—శ్రీ కోరందాడు బ్రేదింగు కో.

కాకిని ఏజంట్లు:—ఓరియంటల్ స్టోర్సు.

సంతానము తప్పక కలుగును

మందుఖరీదు రూ. 3 లు మాత్రమే

వివాహం విన తర్వాత చాలాకాలంవరకు బిడ్డలు కలుగని స్త్రీలు మా మందును వరనగా ఏడు రాత్రులు పుచ్చుకొన్న సంతానవతులగుదురు. 7 రోజులు భర్తసంబంధం లేకుండ మా "ప్రెగ్నాల్" వాడవలెను. 8-వ రాత్రినుండి నియమము అక్కరలేదు. ఆమె గర్భవతి యగును. యీ మందు వేలమంది స్త్రీలకు సంతాన భిక్ష పెట్టింది.

ఒక "ప్రెగ్నాల్" సీసాలో యేడుమోతాదు లుండును.

వెల రూ. 2/8/- పోస్టేజి రు. 0—9—0 వేగు.

ఆర్డర్లను యీ దిగువ అడ్రసుకు పంపుకోండి:—

లేడీ డాక్టర్, జెనానా దవాఖానా,

సి. డి. టి. పో. బా. 34, ఢిల్లీ.

LADY DOCTOR, ZENANA DAWA KHANA,

C. D. T. Post Box 34, DELHI.

శనిపట్టు

[కథ]

శ్రీ మా. గోఖలే

"ఓ ఏ విండోవ్ నర్సిమ్మయ్యా గోరూ?" తాడుగట్టిన ఏలెడు చీపాకాయితో తోవటి నరసిమ్మయ్య కొట్టు ఆగగ మొత్తి కాడ నిలబడి, నరసిమ్మయ్యను కేకేసింది పేరాని కొచ్చిన నూడిగ నాగరత్తి.

"ఏం గావాలా?" యాలజూసి నరసిమ్మయ్యను ఓనీడిముక్క అడుక్కుందావంది, మొత్తకు కాత్తె ఎడంగా మనుకుకూర్చుకు నుండ ఏనాది సుబ్బాయి నాగరత్తిని ఆ పెన్నేశాను, యవదానంలో ఏం సెయినూ తోసక.

"ముందులే తుమ్మముద్దు పడి మోకాలు వాసి అయ్య కూకునుంటే, యీ మాతిల్లేవో, మద్దానం పుల్లేరుకుంటూ బొయ్యీ, సెట్టెక్కి కిందబడి మోసె యియ్యరుసుకొచ్చింది! ఏందో సెనేశరం నుండకా—ఓ ఏవిండోవ్? నీమసిసి బంగారంగానూ, యినిపిచ్చుకోడేం!" అంది నాగరత్తి, యిసుగ్గా.

యుడ్డెంగిరాకీ నల్చుకు తింటుంటాగా గురిగింజలకూకం ఓరికెసి తుండే, ఒత్తె పొయ్యే బేరగాళ్లకు అయ్యిన్నీ నదే పంపుతా, కుక్క పట్టుబట్టి ఒంటిసేతిపా బేరం ఎగనడుపుతుండాడు నరసిమ్మయ్య.

"అయిం వుండదంబండీ నర్సిమ్మయ్యా గోరూ?" మళ్లీ కేకేసింది నాగరత్తి.

"ఏరికీ అర్ధనేరున్నటాకు నింతపంకూ — వూ పుచ్చుకో - ఆ రొక్కం రానీ - ఎవరు గసగసాలూ? ఆట్టా చూస్తావేం రానీ - ఆ, ఏవండీ పంతులుగారూ?" అంటా గురిగింజల్తోగల్లా కొడ్తుండాడు నరసిమ్మయ్య.

రీటా

తలవెంట్రుకలను వెంచును

రీటా కుదుళ్లకు బలమునిచ్చి, నిగనిగలాడు నిడువాటి వెంట్రుకలను వెంచుటకు అద్భుతమైన హెయిర్ టానిక్. తలవెంట్రుకలు రాలుట, నెరయుట, చుండ్రు, బట్టతల, పేనుకొరుకు, ఇంకను తలవెంట్రులకు సంబంధించిన సమస్త వ్యాధులకు రీటా అమోఘముగా పనిచేయును. వేనకువేలవాడి గుణమును పొందియున్నారు. మీరు కూడా నేటినుండియే రీటా వాడుడు. రీటా ప్రతి చోట దొరకును వెల సీసా 4 అణాలు.

రీటా హెయిర్ టానిక్

రు 500 లు బహుమతి

సిద్ధశక్తికవచ

దీనిని వాడటంవల్ల మీరు ప్రేమించు భార్యగాని, భర్తగాని మీకు వశ్యులగుదురు. వర్తకం, సౌఖ్యం, పరీక్షలు, ఆరోగ్యం, అభివృద్ధి, మంచి ఉద్యోగం, ప్రేమ వ్యవహారాల్లో జయం. రాజాస్థానమున మర్యాద, పేరు ప్రతిష్టలు; అనుకున్నట్లు వివాహం అయి భవిష్యత్తు ఒక అందగా వుండును. పిల్లలు కావా లనుకొనువారు రెండు కవచాలను ధరించాలి. ఒకటి పురుషుడు రెండవది స్త్రీ. వెల. రాగికేసు రూ 1-15-0. వెండికేసు రు 2-12-0.

ఆ సత్యమని ఋజువు చేయుచో రూ. 500/- లు బహుమతి. అది నిరుపయోగమగుచో వెల వాపసు చేయబడును. 11 (2-124)

SHRI ANAND SWAMI,
Post Box 61 (A. P. M.)LAHORE

= మెర్కసోల (రిజిస్టర్డు) =

ఎంగలాలను నుండి నివారియస్తమ ఒకరోజులో బాధను స్థగితమునుగా చేయును. పర్వనిరోధమునకు గ్యారంటీ. పోస్టేజితో సహా రు. 2-8-0 బాబులు ఆంగ్లమున వ్రాయుడు.

Dr. B. K. BHADURY
SIRAJGANJ, (A. W.) BENGAL.

"ఏందండోవ్, ఎబ్బబ్బ! ఈసుక యీతల పాకెయిటానికి మాగనం సేత్తుండావుగానీ-కాత్తె చవగపప్పు పెట్టూ ఎల్లాల?"

"నీపిల్ల పడిచావా—ఒకే పీంయ్ దీన్నం కతి చూడ్రా"

"ఒసే పోనేందే ఆతలికీ—నీగ్గాడు సెబుతుంటే?" అంటా సెయ్యాడిచ్చాడు పుగాకు పాయకొచ్చిన తెలగయిరాయ్య.

"నూ ఎవురయ్యోవ్ సెప్పొద్దకుమల్లే? రావణాబ్బెమ్మ మంత్రిగాడి జట్టా?" అంటాయవారం పాకానికి రాకతలికే పల్లె రాత్తానపడింది నాగరత్తి, పుప్పగల్లుండ పరికిణీబొడ్డో దోపుకుంటా.

"అయ్యో నా మడిసి సావా! యీ డుంపట్టు ఒత్తానని యింతాల్చేం సేశా నేందీ! అయ్య కేక లేత్తాడేవో! మొదులే మోకాల్సిప్ప వాసుంటే, బాదమీన నన్నియ్యాల మీ డిరగనూకడూ, యింతసే సేంసేత్తుండావనీ? యీ తుమ్మముద్దు పడి సావా! యాణా సోటు లేనట్టు అయ్యకాలిమీనే పడాలా! నాగరత్తి యీడని అరుసుకొంటాలోన కొత్తుంటేనే ఒల్లు నీలు కారుద్ది. యిగ బాదమీన కూకునుండాడు, 'ఆయిదంతే బొయ్యా' అంటా తోల్దీసి బూడూసులు కట్టకుండుంటాడూ? యీ నర్సిమ్మయ్యగల్లా కిట్టకాలవలోపడా! రూపాల్రూపాలు పాట్టకేసి ఏం రుద్దుకుంటాడు మదవ్వపోడు! కాత్తె చవగపప్పు పెట్టమంటే— అయ్యకు పులుసు కారింది సొదరమ్మ మీసకట్టు నూసే తలికీ! యీహెం- యీహెం- అచ్చిరా ల్లేని కాణీ యిచ్చావే! సమ్మసంటది తెల్లారి సేసి నూసుకుండేతలికి!... పచ్చి యాడుండాడో అన్న! కిట్ట కాలవ మట్టి పనికి పోయి, సిలువుడ పట్టుండ కొండబ్బుదొరికితే, రెన్నాలు అరగతోవిడ అరగతోవిడ పుగాకు కొనను శాతగాక ఏసుతినపడిపొయ్యాడు!.....నిండుపానం ఎటపాయిందీ బగమంతుడికే తెలవాల! మెడకింద కాత్తెపురుపు లెసుత్తే, మానపను యీవైద్దికుల శాతనవకపాయినే! యిగ యీజనం యింకటనబ్బా బతకటం? అందరికీ యిట్టాటికర మందుకు పట్టుద్దీ? డాబుసర్కి కొల్లు గెడ్డాలు పట్టుకబతివిలాడంగ బతివిలాడంగా సచ్చియుండిసని పాడిసి తన్దార్న ఎటో పూరికి లగెత్తుకెల్లే. పుండు నూడబోతే మడిసిని యి మ్యాలో రేవో మింగొచ్చేట్టుంజే! చరే యింకేవుందీ-ఎల్లి యీరబెమ్మశాల్ని ఎతుక్కుంటా ఆయిన కాల్లు వాసేసుకుంటే 'డాక్సరిమందుముంగల నాదేంపని సేసుద్దీ' అంటా లంకేసుకూర్కుండే! రూపాయిబిల్లు సీతిలో ఎట్టి, అంటరానోళ్లం మాగతేం కావాలంటా అయ్యపానాశాలాలు పడ్డంటే, మడిసికి ఎటనో బుద్దిదిరిగి, ఒచ్చి బెత్తెకు పట్టే మెడకింద తాపి ఎల్లిపాయే! అది ఆడిపానాలు మింగనొచ్చింది గానీ లేకుంటే ఎప్పుడో యిండిసని పాడుపుకే లెగిసికూకో బొయ్యాడూ?...చరే పూరెల్లిన డాబుసరి తిరిగొచ్చాడు. ఆయ్య లగెత్తికెల్లి మల్లీ కాల్లు పట్టుకుండాడు నమ్ముల రచ్చించమని.

'మీ పిల్లోడు ఎట్టుండాడు'? అన్నాడు డాబుసరు.

"రెతిరీ పొసులూ అల్లాడిపోతుండాడు!" అన్నాడు అయ్య.

'ఓ లేంది'? అన్నాడు డాబుసరు.

'తవురు లేకుంటే యీమద్దాయీరబెమ్మశొర్లుగోరు పట్టీ ఏశాడు' అన్నాడు అయ్య.

'సరే బెమ్మశారిదగ్గిర కెల్లు!' అంటా బైస్కోలెక్కాడు డాబుసరు.

'బుద్ధి గెడ్డి తింద!' అన్నాడు అయ్య, బైస్కోలెంట లగెత్తుతా.

'హో ఆతలికి పో' అన్నాడు డాబుసరు, పుసి ఎక్కిత్తా.

"సెంపలేసుకుంటుండా, పిల్లోణ్ణి రచ్చించండి దొరా?" అని శకేశాడు అయ్య.

ఎల్లిపోయింది బైస్కోలు.

హుం!.....

బెమ్మశారి సెన్నాపట్టం ఎల్లాడు.

మంగల నాగబూసి దొండాకుపసరన్నాడు. పాపయ్య బెమ్మజెవుడుపు పాలన్నాడు. యీటితో అన్న మెడకు రంధ్రం పడి, దప్పిక దప్పికంటా తాగేనీలు రంధ్రం కుండా కాల్తా, యాట తన్నుకుండట్టు గిజగిజ కొట్టుకే పానం యిడిశాడు.....

ఒల్లంతా ఒక్కపాలి జల్మని జలబరించింది నాగరత్తికి - ఆయిదం చీపాకాయ తాడు, సల్లొడెల్ల ఏల్లెంట దిగజారి 'ఝుప్' మంటా బూమికొరిగింది-"ఓయమెమ్మ" అంటా గబాల్న ఒంగి, తవిడి చీపాకాయ లేవనెత్తింది నాగరత్తి. "ఓయ్యో ఆయిదంకారిపోయిందీ."- రాత్తామీన సెయ్యేసి తవిడిండి నాగరత్తి - దుమ్ములో బంకబంకగా పుప్పగల్లు కువ్వగా నేతికి తగిలింది- "వుయూ-పుప్పమూటూడిందీ-" అనరసింది నాగరత్తి గబాల్న రాత్తామీన పతికిలబడి, రెండు సేతులా పుప్పకువ్వ పరికిణీలోకి తోడ్తుండది, ఎక్కిట్లు సాగిత్తా -

"ఎవు రాడా,ఎవురే నువ్వూ?" అన్నాడు, రాత్తామీన కిర్రు సెప్పల్తో ఒత్తుండి ఆ మడిసెవుగో.

"ఆఁ - ?" అంటా దిక్కులు నూసింది నాగరత్తి, అందకారంలో.

"ఎవురే నువ్వూ?" అన్నాడామడిసిని గలబరించి, అది సొదరమ్మ కంటం.

'వుఁహుఁ - వుఁహుఁ'-అని ఎగిలీలుత్తా గబిక్కిన లెగిసి పల్లె కల్లి గబాబా లగెత్తి కల్లిఁది నాగరత్తి, చీపాకాయతో పర్కిటీ యీట ఎత్తి పట్టుకుంటా.

"ఎంగాలేదు పిల్లా! ఎల్లం కట్టుకోడి ఘటనాలు."

"యిహ మమ్మల్ని బతకనియరెట్టా మీ బేరాల్తో! పంచదారా -"

"వూఁ చప్పునా - ఎంతా బెల్లం?"

"పరే సాగనియ్యాండీ ఎన్నాళ్లు సాగిస్తానా! ఏఁకులూ?"

"పాయిసం నేసుకుంటాంలే!" కాత్తెపల్లగా అన్నాడు సుబ్బాయి, నీలుగారుత్తా.

"ఆరికి యీ మద్దెన బూమి కలిసొచ్చింది." అది నాగరత్తి, గుటకేత్తా.

"మా అయ్యమ తో లాలిపిత్తా వన్నాడు, బాయిలో దిగి కడవ దియటం నేతగాదంటే!" అన్నాడు సుబ్బాయి.

"తెల్లారకతలికే సెరువు గెట్టు కల్లి ఒత్తాపుంటాడు, నూడు!" అంది నాగరత్తి.

"తులం మూణాల ముక్కానీ - జేడిపప్పెంతా?" మిసిసీనమపుసుండాడు నరసిమ్మయ్య

"యీ దొంగ్భాగ్యానికి బెల్లంతో జేడిపప్పు కూడాను- ఆరో అర్ధసేరూ యిరో అర్ధణావీ అసూరోం చండి - బెల్లమయ్యా స్వామీ- బెల్లమున్నూ ఏలక పక్కులూ!"

"వూఁరొక్కం—"

"సావుకారు గెట్టోడు!" అన్నాడు సుబ్బాయి.

"ఆఁయిదం పాయిరంటండీ!" కాత్తె గెట్టిగా అరికింది నాగరత్తి, కొల్ల కడాలు గిద్దుసంటా.

"నేబోలుపాగా కుందంటయ్యా నర్సిమ్మయ్యా?" అంటా ఎటో పనిమీన పోతా వుండ సొదరమ్మ, గబాల్న కిరుసెప్పల పల్లెం మలిపి, దూకుడుమీన కొట్టోళ్ళాచ్చాడు, పైకండవా మడిసి సంకన బెడ్తా."

"కాడ ముక్కానీ మూలేగా—"

"నీకాడ దొంగల్లోలా! సవాసే రెటనో సప్పమంటుంటే?"

"ఆఁ ఎంతుంటదిలే—"

"ఆలెక్కంతా తెరవాత నూద్దాంగానీ, కాత్తె అటు పల్లెకు జొయిరావాల ముంగిలాలుసుపాయ లిటియ్యా? ఆనక మాటీతగా జాత్తాడుగానీ, మగతా పుగాకు కాతారుంచీ—"

"మల్లీ కాతా లేందీ—"

"సాల్లేవయ్యా మొగోడివి నూ గాంగా కొట్టుపెట్టావ్! కాతా అంటే ఎరగవట్టు నూట్టాడ్తుండావే మడిసిపే? రే పటురా నూటూరుకు ఒడ్డుపడ్తున్నాం ఆదేందో నూద్దుపుగానీ?" అంటా సంకలోకండవా బయటికి దూసి టాప్పని ఓదులుపురులిపి, పరాపరా పుగాకు పాకలు నూసుకుంటా కిరుసెప్పల పల్లెకల్లి మలిపాడు సొదరమ్మ, ఎడాపెడా జనాన్ని నెట్టుకుంటా.

"క్లా! పుటిబిడ్డ!" అని దవడల్తో పల్లొస్తుకుండాడు సుబ్బాయి.

"ఒక్కాణీ ఆయిదం పాయిరంటండీ నర్సిమ్మయ్యగోరూ - ఆరజాన సీకలయ్యేదాకా నిలబెట్టీ?" అంది నాగరత్తి పల్లగా, బేరాలు దూకుడుమీ నుంటం గెహించి.

"ఏందే నీజాతరా యిందాకట్నుంచీ చూస్తున్నానూ?" అంటా నాగరత్తి కల్లితిరిగి నూశాడు నరసిమ్మయ్య, గర్భగుల్లో ఎండి కల్ల నల్లరాతి యిగ్రహానికిమల్లే.

"నూ మ్మేమ్మేవోఁ ఒక్కాణీ ఆఁయిదవూఁ, కాత్తె పుప్పగల్లూ, మరేవోఁ కాత్తె చవగపప్పు కొనరు పెట్టిచ్చుకోమంది." అంటా పాటం మొత్తం ఓపాలిగా ఒదిలింది నాగరత్తి.

"కానీ ఆ వుదం ఏందే నీ అవతారం పాడుగానూ! అర్ధణా తే, ఒచ్చినకాడికి పోస్తా?"

"అర్ధాణా ఏందీ! యీ చీపాకాయ అర్ధాణా ఆ యిదం పట్టిందంటయ్యా ఒప్పడయినా?"

"చాల్లే బయల్దేరొచ్చావు పొద్దుగూకితే బేరానికి! ధర పెరిగింది,చప్పగ్రానీ అర్ధణా

"బలే ఓడివి! నాకాడ యాడుండీ అర్ధాణా! ఒచ్చినకాడికి పాయిండియ్యా దొబ్బున పోవాలా?"

"చాల్లే పదపదా! వెల్లి మీ అమ్మను పంపిచ్చు."

"ఆఁ! మాస్తురావాలగా! యీబాగ్గానికి యిందవయ్యోవ్ అర్ధాణా - యిట్టా యింకెన్నాలు వుంటదిలే - కాత్తె పుప్పగల్లుంటే పెట్టూ?"

"పుప్పల్లేవు పప్పల్లేవు యిహ నడూ!"

"వూఁ, పుప్పల్లేవు పప్పల్లేవుగా! ఏందండోవ్ యింతన్నాయంగుండియి రోజులూ! కాత్తె పెట్టూ సీకటయిపోయిందికి?"

"దియ్యమ్ముండా పో అవతలికీ—ఎవ్రా అక్కడా—"

"ఆఁ, దయ్యమ్ముండగా! కాత్తెమాట ల్చరీగా రానీవయ్యోవ్—యింద కానీ— పుప్పగల్లేసి పంపియ్ దొబ్బునా"

"నీ బేరం మండా! చస్తున్నాం యీ నూదిగముశాళో—వూఁపట్టూ...యిహచాల్లే కొఁపపు నడూ!"

"ఏందండోవ్, ఎబ్బబ్బ! ఈసుక యీతల పాకెయిటానికి మాగనం సేత్తుండావుగానీ-కాత్తె చవగపప్పు పెట్టూ ఎల్లాల?"

"నీపిల్ల పడిచావా—ఒకే పీంయ్ దీన్నం కతి చూడ్రా"

"ఒసే పోనేందే ఆతలికీ—నీగ్గాడు సెబుతుంటే?"అంటా సెయ్యాడిచ్చాడు పుగాకు పాయకొచ్చిన తెలగయిరాయ్య.

"నూ ఎవురయ్యోవ్ సెప్పొద్దకుమల్లే? రావణాబ్బెమ్మ మంత్రిగాడి జట్టా?" అంటాయవారం పాకానికి రాకతలికే పల్లె రాత్తానపడింది నాగరత్తి, పుప్పగల్లుండ పరికిణీబొడ్డో దోపుకుంటా.

"అయ్యో నా మడిసి సావా! యీ డుంపట్టు ఒత్తానని యింతాల్చేం సేశా నేందీ! అయ్య కేక లేత్తాడేవో! మొదులే మోకాల్సిప్ప వాసుంటే, బాదమీన నన్నియ్యాల మీ డిరగనూకడూ, యింతసే సేంసేత్తుండావనీ? యీ తుమ్మముద్దు పడి సావా! యాణా సోటు లేనట్టు అయ్యకాలిమీనే పడాలా! నాగరత్తి యీడని అరుసుకొంటాలోన కొత్తుంటేనే ఒల్లు నీలు కారుద్ది. యిగ బాదమీన కూకునుండాడు, 'ఆఁయిదంతే బొయ్యా' అంటా తోల్దీసి బూడూసులు కట్టకుండుంటాడూ? యీ నర్సిమ్మయ్యగల్లా కిట్టకాలవలోపడా! రూపాల్రూపాలు పాట్టకేసి ఏం రుద్దుకుంటాడు మదవ్వపోడు! కాత్తె చవగపప్పు పెట్టమంటే— అయ్యకు పులుసు కారింది సొదరమ్మ మీసకట్టు నూసే తలికీ! యీహెం- యీహెం- అచ్చిరా ల్లేని కాణీ యిచ్చావే! సమ్మసంటది తెల్లారి సేసి నూసుకుండేతలికి!... పచ్చి యాడుండాడో అన్న! కిట్ట కాలవ మట్టి పనికి పోయి, సిలువుడ పట్టుండ కొండబ్బుదొరికితే, రెన్నాలు అరగతోవిడ అరగతోవిడ పుగాకు కొనను శాతగాక ఏసుతినపడిపొయ్యాడు!.....నిండుపానం ఎటపాయిందీ బగమంతుడికే తెలవాల! మెడకింద కాత్తెపురుపు లెసుత్తే, మానపను యీవైద్దికుల శాతనవకపాయినే! యిగ యీజనం యింకటనబ్బా బతకటం? అందరికీ యిట్టాటికర మందుకు పట్టుద్దీ? డాబుసర్కి కొల్లు గెడ్డాలు పట్టుకబతివిలాడంగ బతివిలాడంగా సచ్చియుండిసని పాడిసి తన్దార్న ఎటో పూరికి లగెత్తుకెల్లే. పుండు నూడబోతే మడిసిని యి మ్యాలో రేవో మింగొచ్చేట్టుంజే! చరే యింకేవుందీ-ఎల్లి యీరబెమ్మశాల్ని ఎతుక్కుంటా ఆయిన కాల్లు వాసేసుకుంటే 'డాక్సరిమందుముంగల నాదేంపని సేసుద్దీ' అంటా లంకేసుకూర్కుండే! రూపాయిబిల్లు సీతిలో ఎట్టి, అంటరానోళ్లం మాగతేం కావాలంటా అయ్యపానాశాలాలు పడ్డంటే, మడిసికి ఎటనో బుద్దిదిరిగి, ఒచ్చి బెత్తెకు పట్టే మెడకింద తాపి ఎల్లిపాయే! అది ఆడిపానాలు మింగనొచ్చింది గానీ లేకుంటే ఎప్పుడో యిండిసని పాడుపుకే లెగిసికూకో బొయ్యాడూ?...చరే పూరెల్లిన డాబుసరి తిరిగొచ్చాడు. ఆయ్య లగెత్తికెల్లి మల్లీ కాల్లు పట్టుకుండాడు నమ్ముల రచ్చించమని.

'మీ పిల్లోడు ఎట్టుండాడు'? అన్నాడు డాబుసరు.

"రెతిరీ పొసులూ అల్లాడిపోతుండాడు!" అన్నాడు అయ్య.

'ఓ లేంది'? అన్నాడు డాబుసరు.

'తవురు లేకుంటే యీమద్దాయీరబెమ్మశొర్లుగోరు పట్టీ ఏశాడు' అన్నాడు అయ్య.

'సరే బెమ్మశారిదగ్గిర కెల్లు!' అంటా బైస్కోలెక్కాడు డాబుసరు.

'బుద్ధి గెడ్డి తింద!' అన్నాడు అయ్య, బైస్కోలెంట లగెత్తుతా.

'హో ఆతలికి పో' అన్నాడు డాబుసరు, పుసి ఎక్కిత్తా.

"సెంపలేసుకుంటుండా, పిల్లోణ్ణి రచ్చించండి దొరా?" అని శకేశాడు అయ్య.

ఎల్లిపోయింది బైస్కోలు.

హుం!.....

బెమ్మశారి సెన్నాపట్టం ఎల్లాడు.

మంగల నాగబూసి దొండాకుపసరన్నాడు. పాపయ్య బెమ్మజెవుడుపు పాలన్నాడు. యీటితో అన్న మెడకు రంధ్రం పడి, దప్పిక దప్పికంటా తాగేనీలు రంధ్రం కుండా కాల్తా, యాట తన్నుకుండట్టు గిజగిజ కొట్టుకే పానం యిడిశాడు.....

ఒల్లంతా ఒక్కపాలి జల్మని జలబరించింది నాగరత్తికి - ఆయిదం చీపాకాయ తాడు, సల్లొడెల్ల ఏల్లెంట దిగజారి 'ఝుప్' మంటా బూమికొరిగింది-"ఓయమెమ్మ" అంటా గబాల్న ఒంగి, తవిడి చీపాకాయ లేవనెత్తింది నాగరత్తి. "ఓయ్యో ఆయిదంకారిపోయిందీ."- రాత్తామీన సెయ్యేసి తవిడిండి నాగరత్తి - దుమ్ములో బంకబంకగా పుప్పగల్లు కువ్వగా నేతికి తగిలింది- "వుయూఁ-పుప్పమూటూడిందీ-" అనరసింది నాగరత్తి గబాల్న రాత్తామీన పతికిలబడి, రెండు సేతులా పుప్పకువ్వ పరికిణీలోకి తోడ్తుండది, ఎక్కిట్లు సాగిత్తా -

"ఎవు రాడా,ఎవురే నువ్వూ?" అన్నాడు, రాత్తామీన కిర్రు సెప్పల్తో ఒత్తుండి ఆ మడిసెవుగో.

"ఆఁ - ?" అంటా దిక్కులు నూసింది నాగరత్తి, అందకారంలో.

"ఎవురే నువ్వూ?" అన్నాడామడిసిని గలబరించి, అది సొదరమ్మ కంటం.

'వుఁహుఁ - వుఁహుఁ'-అని ఎగిలీలుత్తా గబిక్కిన లెగిసి పల్లె కల్లి గబాబా లగెత్తి కల్లిఁది నాగరత్తి, చీపాకాయతో పర్కిటీ యీట ఎత్తి పట్టుకుంటా.

ఈ వారపు శుభాశుభాలు

దైవజ్ఞులు శ్రీ రావినూతల ఆంజనేయులు

జూన్ 14-వ తేదీ మొదలు జూన్ 20-వ తేదీ వరకు

[లగ్నఫలములను జన్మలగ్న చంద్ర (గోచార) లగ్నములననుసరించి గ్రహించునది. దశాభుక్తుల ననుసరించి ఫలితములు మారనగును గాన ప్రమాణములుగ నెంచరాదు].

గ్రహస్థితి

రవి. (వృషభం) చంద్రుఁడు. (తుల, వృశ్చిక, ధనుర్మకరములు) కుజుడు (మీనం) బుధశనులు (వృషభం). గురు శుక్రులు (కటకం).

ధరలు

[గ్రహబల పరీక్షణముల ననుసరించి వ్రాయబడినవి. కేవలమనుపరిణీయములు కావు].

పట్టు, ప్రత్తి నూలు.

పట్టు నిలచియుండును. జీరియప్రత్తి క్రమిణాధర హెచ్చునూచనలు కలవు. నూలు వ్యాపారము ప్రోత్సాహకరముగ కాన్పించినను క్లిష్టముగ యుండును.

బంగారు - వెండి

15 వరకు ప్రోత్సాహకరము. 16. 17 అస్థిరముగా నుండి 18 నుండి చలామణి తగ్గు సూచనలు కలవు.

వాటాలు

చలామణి ప్రోత్సాహకరము కాదు.

ధాన్యములు - ఆహారవస్తువులు

పొట్లు ధాన్యములు అస్థిరముగా యుండును. పప్పుదినుసులు నిలచియుండును. నూనెధాన్యములు (వేరుశనగలు. మొ.) క్రమేణా కొంచెము కొంచెముగా హెచ్చును. కారపువస్తువులు కొనుట లాభకరము.

శుభముహూర్తములు

తే 16. బుధ త్రి॥ అనురాధాయుక్త కటకమునకు, పగలు 10 గం॥ 10 ని॥ ప్రయాణ, నూతనవ్యాపారారంభములకు.

తే. 20 ఆది తృ. ఉత్తరాషాఢాయుక్త సింహమునకు రాత్రి 3-40. ప్రయాణాదులకు రహితం.

లగ్నఫలములు

మేషం

(అశ్విని, భరణి, కృత్తిక 1 పాదం)

ఈవారంలో 15 తర్వాత యత్నకార్యాల్లో ఆటంకం, కాలవిలంబం కలిగే సూచన లున్నై. ముఖ్యకార్యక్రమం అంతా తుదిలోపుగానే ముగించుకొండి. 17 దాకా ఆరోగ్యం బాగా యుండకపోవడం కానీ, వృత్తి వ్యాపార, కుటుంబ, వ్యవహారాల్లో మనస్సుకు నొప్పికలిగే పరిస్థితులు కానీ, కలహంవల్ల మనోజాగుప్తకు వీలుంటుంది. ప్రయాణం 15 దాకా లాభకరం. 18. 19 ఇతరులను నమ్మవద్దు. మోసానికి వీలుంది.

వృషభం

(కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1, 2 పాదాలు)

ఈవారంలో ముఖ్యరంగా లన్నింటిలో కూడా మీదే పైచేయి. వ్యతిరేక పరిస్థితుల్లో సమయం కనిపెట్టి తప్పుకోవడం, అవసరంలో అవకాశాన్ని విని వినియోగించుకోవడం, సమయానికి తగు సహాయం కలుగునని. ప్రయాణం జయప్రదంగా 18 వరకు సాగుతుంది. ప్రతికక్షులు వెనుకకు తగ్గుతారు. సారస్వతయత్నం సఫలం అవుతుంది. స్పెక్యులేషన్ లాభించదు. 15 శుభవార్త. వాంఛా సిద్ధి, 19 జయ బు, అ తే ర్తి.

మిథునం

(మృగశిర 3, 4 పాదాలు, ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు)

ఈవారంలో గ్రహబలం మిశ్రమంగా వుండటంచేత వృత్తివ్యాపారాల్లో కొంత జాగ్రత్తవహించడం అవసరం. 14, 15 తేదీల్లో కలిగేసదవకాశాలు వినియోగించుకోలేకపోతారు. 16,17లో ఉత్తరప్రత్యుత్తరాలవల్ల మేలు, ముఖ్యపరిష్కారాల్లో లాభంకలిగే సూచన లున్నై. 18,19 లో ప్రయాణయత్నం అనుకూలిస్తుంది. 20 ఆరోగ్యం బాగా యుండదు. స్పెక్యులేషన్ తలపెట్టవద్దు.

కర్కాటకం

(పునర్వసు 4 పాదం, పుష్యమి, ఆశ్లేష)

ఈవారంలో లగ్నంలో శుభగ్రహబలం బాగా యున్నా ధనాధిపతి వ్యయంలో చేరడంచేత, పెట్టుబడులు, పరిష్కారాల్లో మిసుల జాగరూకత అవసరం. త్వరపడి ఏపని చేయవద్దు. 14,15 తేదీల్లో భోజనశయనసౌఖ్యం సరిగా యుండదు. ప్రయాణం చేస్తే మిసుల శ్రేమ కలుగుతుంది. చదువుకు ఆటంకాలు కలుగుతవి. చరాస్తి పరిష్కారం తలపెట్టవద్దు. 18,19 శుభవార్త, తృప్తి.

సింహం

(మఘ, పుబ్బ, ఉత్తర 1 పాదం)

ఈవారంలో మీగ్రహస్థితి చిన్నప్రయాణం సాగించడానికీ, అయినవారితో కుటుంబవ్యవహారములలో సలహాకూ, డబ్బు పరిష్కారాలు ముగించుకోడానికీ అనుకూలిస్తుంది. 14-15-20 తేదీలో తప్ప నూతనయత్నం చరాస్తిని పరిష్కారం తలపెట్టవద్దు. 16 నుండి 19 దాకా వృత్తి వ్యాపారాలు అనుకున్నట్లు నడవవు. జాగ్రత్త అవసరం.

కన్య

(ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు)

ఈవారంలో రాజ్యంలో రవి సంచారం వ్యయాధిపత్యంవల్ల మీకుల ప్రోత్సాహకరంగా యుండకపోయినా (లగ్న) రాజ్యాధిపతి పరివర్తనంవల్ల వృత్తివ్యాపారాల్లో అవకాశాలను సూచిస్తుంది. వినియోగించుకోడం, విరమించడం మీజన్మలగ్నబలాన్ని అనుసరించి యుంటుంది. ప్రయాణం అనుకూలించదు. ఆధ్యాత్మిక పరిశ్రమకూ, ఆచారానికీ, ఆటంకాలు కలుగుతవి. నూతనయత్నం 16-17 లాభకరం.

తుల

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

ఈవారంలో ముఖ్యంగా 16-17-20 తేదీల్లో డబ్బు పరిష్కారాలూ, ముఖ్య కార్యక్రమాలూ అవడం మంచిది. త్వరపడి పరిష్కార కాగితాల్లో చేవ్రాళ్లు పెట్టకండి. వెనుక విచారిస్తారు. ప్రయాణం 15 తర్వాత క్రమ కలిగిస్తుంది. సారస్వతయత్నం కొనసాగుతుంది. ముఖ్యకార్యక్రమం ఉత్సాహంతో సాగించలేకపోతారు. 19 హడావిడీ, దర్జా.

వృశ్చికం

(విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ఈ వారంలో అష్టమానికి కుజ వీక్షణం, రవి, ప్రవేశం. ఆరోగ్యంలో తేలవనితనం పుగా మార్పు కలిగించే సూచన లున్నవి. ఆహార విహారాల్లో జాగ్రత్త అవసరం. లగ్నానికి శనివీక్షణంవల్ల శుభప్రస్తావనలు ఆగిపోతవి. ప్రయాణం 16 తర్వాత క్రమ కలిగిస్తుంది. చరాస్తిపరిష్కారం నూతనయత్నం 18, 19, 20 ల్లోనే చేయండి, లాభిస్తుంది.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

ఈవారంలో పరిస్థితులు ముఖ్యరంగా లన్నింటిలో కూడా క్రిందటి వారంలాగే యుంటవి కాని దూరప్రయాణ సంకల్పం చేస్తారు. వ్యాపారంలో తలవని తలంపుగా నూర్పులు కలిగే సూచన లున్నై. జాగ్రత్తగా గమనించుకుంటాండండి. ఇరుసుపొరుసువల్ల మనస్సుకు నొప్పికలుగుతుంది. కుటుంబ ఆర్థికస్థితులు మేలుగా యుంటవి.

మకరం

(ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1,2 పాదాలు)

సప్తమంలో గురువు స్వోచ్ఛంలో యున్నా, తృతీయ వ్యయాధిపత్యం వల్ల మీకేమీ లాభించదు. శుక్ర సంబంధంవల్ల కొంత మేలు కలుగుతుంది.

ఈ వారంలో రవిచలనం మీ ఉద్దేశ్యాలను కార్యక్రమంలో యుంచడానికి, స్థిరాస్తి పరిష్కారాలకూ, ఉద్యోగంలో లాభం కలుగడానికీ అనుకూలిస్తుంది. ఆరోగ్యవృద్ధి కలుగుతుంది. వ్యాపారంలో అవకాశాలు కలుగుతవి. కాని చాలామంది వినియోగించుకోలేరు. నూతనయత్నం 17 తర్వాత వద్దు.

కుంభం

(ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1. 2. 3. పాదాలు)

ఈ వారంలో 17 దాకా యత్నకార్యాల్లో తలంచినంత ముందుకు పోలేకపోతారు. మీ మనోదౌర్బల్యమే ఇందుకు కారణం. ధనానికి గురువృష్టి మంచిదే అయినా కుజ సంబంధంవల్ల అవకాశాన్ని వినియోగించలేకపోతారు. కర్చు హెచ్చుతుంది. ప్రయాణం సాగదు. పరిష్కారాలేమీ తలపెట్టవద్దు. ఉద్యోగస్థితి మేలుగానే యుంటుంది. 20 యత్నలాభం.

మీనం

(పూర్వాభాద్ర 4 పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

ఈ వారంలో 17 దాకా వృత్తివ్యాపారాల్లో ఏవో ఆటంకాలు కలుగుతూనేయుంటవి. శుభసంకల్పం చేస్తారు కాని ప్రస్తుతం సాగదు. 14, 15 స్వల్పఅనారోగ్యానికీ, మనోవిచారానికి అవకాశంయుంది. 16, 17 ఇతరులసలహా పాటించవద్దు. ఆధ్యాత్మికంగా మేలుకలుగుతుంది చదువు, శాస్త్రపరిశీలనా సాగుతవి. ప్రయాణం సాగదు.

మదనకామేశ్వర లేహ్యం

మేహము, నిద్ర, క్ష, నివృత్తవ, పుష్ట వర్ధనము, అ... గమును హరించి మిక్కిలి వ్యవృద్ధిని, బలమును, ధాతువృద్ధిని కలిగించును. 2 డబ్బాలు రు. 1/8. ఇ. పి. రు. 0-9-0. వ్యాధులలాగ ఉచితము.

పి. పి. ఏ. అండ్ కంపెని, ఆయుర్వేదవనమూలం, పెరిదేపి, (నెల్లూరుజిల్లా)

FREE
Start independent and paying business of your own with little capital, valuable liter